VISALANDHRA VIJAYAWADA PHONE No 376

Dept. of Information and Public Relations, Hyd. A. P.

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 302 A

విశాలాంధ్ర

విజయవాడ] 10-10-1963 * గురువారం [సంపుటి 13 సంచిక 195

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెపిసన్ అమోఘ ఔషధము!!! వివరములకు గ్రంథరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ నూరాపురం. కర్నూలు జిల్లా.

కామరాజ్ పథకంక్రింద పదవులనుండి వైదొలగేవారిక ఉండరు

కొత్తగా రాజీనామాలు ఆమోదించే సమస్య లేదని శ్రీ నెహ్రూ ప్రకటన

పథకంపై శ్రీ పాటిల్ విమర్శలనుగూర్చి ముందు ఆయనతో చర్చిస్తానని వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 9

కామరాజ్ పథకం క్రింద మంత్రి పదవుల నుండి రాజీనామాలు అివ్వవలసిన వారి రెండో జాబితాను ప్రకటించే సమస్య లేదని నేడు ప్రధాని నెహ్రూ పత్రికా గోష్ఠిలో తెలియ జేశారు.

కేంద్రంలో ప్రస్తుతమున్న కాత్కాలిక ఏర్పాట్లను ఎరిచెనే సందర్భంలో కొద్దిపాటి మార్పులు వుంటాయని చెప్పారు. ఆ మార్పులు త్వర్లో పార్లమెంటు సమావేశానికిముందే జరుగుతాయన్నారు.

అసలు రెండో జాబితా వుంటుందని తాను గతంలో చెప్పినట్లు గుర్తువెదని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్సమీటర్‌ను గురించి ప్రధానిమంత్రి మాట్లాడుతూ యిప్పుడు చేసుకొన్న వొడంబడికనుసరించేగాని దానిని నెలకొల్పరం జరగదని చెప్పారు.

'అసలు విషయమేమంటే భారత భూభాగంలో వున్న రేడియో ట్రాన్స్ మీటర్ పీ యితర ప్రభుత్వం తరపున ప్రసారాలను చేయరాదు' అని ఆయనన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం మరొక రూపం తీసుకోవాలా వేవ్ అనే విషయం యింకా చర్చలో వుందనీ, అయితే అంత తీవ్రమైన ఎరిక్షనకోసేదనీ ఆయన చెప్పారు.

చైనా-సోవియట్ విభేదాలను గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావించి, వాటి ప్రభావం మొత్తం ప్రపంచ ఎస్థితిపైననే పడిందనే విషయంలో ఏమీ సందేహంలేదన్నారు. ఆ సందర్భంగా చూస్తే దానిపై ప్రభావం భారత దేశం మీదకూడా గలదన్నారు.

భారత - చైనాలమధ్య వచ్చిన తగాదా అంతటికి మూలం చైనా-సోవియట్ తగాదాయే నని కొంతమంది అభిప్రాయం పడుతున్నారని, ఆ అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవించ తం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆ విషయంపై ప్రధాన మంత్రి యింకా వివరించలేదు.

కామరాజ్ పథకం

కామరాజ్ పథకాన్ని గురించి వచ్చినప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ కామరాజ్ పథకం మొత్తంమీద 'మంచిదే నన్నారు అది అందరినీ కదిలించి ఆలోచించేటట్లుచేసింది అంత వరకు మంచిదే. అయితే దానివలన జరిగిన చెడు విషయాలు కూడా లేకపోలేదు. రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల పదవులకోసం పోటీలు జరగడం అలాంటి చెడు విషయాల్లో ఒకటి త్వరలోనే అన్ని స్థిరపడిపోగలవని నేను ఆశించుతున్నా. ఈ ఎఖకు పరిణామాల్లో పెక్కింటికి నేను సంతృప్తిపడ్డాను, మరి కొన్నింటితో నాను సంతృప్తి పడలేదు

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కామరాజ్ ఎథకంక్రింద కేంద్ర మంత్రులలో రాజీనామా చేయవలసినవారి రెండో జాబితా లేదన్నారు.

కొత్త మంత్రి వర్గాలు ఏర్పాటు అయిన రాష్ట్రాల్లో యింకా రాజీనామా అివ్వవలసిన మంత్రుల జాబితా అనుకూడ ఏమీవుండదు ఇంకా యితర రాష్ట్రాల విషయంలో మంత్రివర్గ సభ్యుల సంఖ్యను తగ్గించాలనే మా సలహా వుందనేవుంది అని శ్రీ నెహ్రూ వివరించారు.

కామరాజ్ పథకం అమలుజరపడం మూలంగా ఎరిపాలన బలపడిందా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ తాను ఆలాపోల్చి ఏమీ చెప్పలేదన్నారు. ఈ మార్పులవలన కేంద్రానికి ఎలాంటి ఇబ్బంది జరుగలేదనీ, కేంద్ర ప్రభుత్వం సరిగానే పనిచేస్తున్నదనీ చెప్పారు రాష్ట్రాల ఎరిపాలనపై కామరాజ్ పథకం అమలువలన ఎలాంటి ఫలితాలు జరిగినాయో తాను చెప్పలేనన్నారు.

రాష్ట్రాల్లో అధికారంకోసం తగాదాలు వస్తాయని మీరు వూహించడంలేదా అని విలేకరులు అడ్డంపడగా శ్రీ నెహ్రూ యిలా సమాధానమిచ్చారు

తగాదాలు వస్తాయని నేను వూహించడం లేదు అయితే తగాదాలు రావనికూడా నేను

(మిగతా 2 వ పేజీలో)

ఆసియాలో కెన్నెడీ పర్యటన

వాషింగ్టన్, అక్టోబరు 8

జపాన్, ఫిలిప్పీన్స్, ఇండొనేషియా, ఆస్ట్రేలియా, మొదలయిన తూర్పు ఆసియా దేశాల్లో అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ఎన్యటించాలనుకుంటున్నారనీ, ఈ పర్యటన జపాన్ కిసెంబరులో జరుగవచ్చుననీ, ఆస్ట్రేలియా కార్యాలయ వర్గాలతో సన్నిహిత సంబంధాలుగలవాడు తెలిపాడు

ఈ విషయం ఇంకా ఏమీ నిశ్చయం కాలేదని అధ్యక్షకార్యాలయ పత్రికాకార్యాధికారి పీర్ సాలింగర్ ఎత్రికలవారికితెలిపాడు. అయితే డిసెంబరులో పర్యటన జరిగే అవకాశాలు లేకపోలేదని ఆయన ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు జవాబుచెపుతూ తెలిపాడు.

మాక్మిలన్ అస్వస్థత

లండన్, అక్టోబరు 8

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌కి ఒక ఆపరేషన్‌కోసం ఈవేళ హాస్పిటలులో చేర్చారని, ప్రధాని కార్యాలయంనుండి ఒక ప్రకటన వెలువడింది. ఆయనకు ప్రోస్టేట్‌గ్లాండ్స్ ఆపరేషన్ (మూత్రకోశానికి సంబంధించిన ఆపరేషన్) చేయవలసివచ్చిందని ఈ ప్రకటనలో తెలిపారు.

ఈ కారణంచేత ఆయన కొన్ని వారాల వరకు తన అధికార బాధ్యతలను నిర్వర్తించ జాలనికూడా తెలిపారు. ఆయన లేని సమయంలో ఉపప్రధాని అయిన ఆర్ ఏ. బట్లర్ ప్రభుత్వ వ్యవహారాలను చూస్తుంటారు.

శ్రీ కైరాన్‌పై ఆరోపణలు త్వరలో ప్రధాని తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 9

కొద్దిరోజులక్రితం తాను పంజాబ్ ముఖ్యమంత్రిపై వచ్చిన ఫిర్యాదులను ఎరిశీలించి, వాటిపై తన అభిప్రాయాలను వెల్లడిచేయగలనని ప్రధాని నెహ్రూ నిన్న ఒక్కడ జరిపిన పాత్రికేయుల గోష్ఠిలో తెలియజేశారు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్ శంకర్‌పై చేయబడిన ఫిర్యాదులను కూడా తానుపరిశీలించబోతున్నట్లు ఆయన యిదే సందర్భంలో ప్రకటించారు.

సుప్రీంకోర్టు యిటీవల యిచ్చిన తీర్పులో శ్రీ కైరాన్‌పై కొన్ని గట్టి విమర్శలున్న విషయాన్ని ఒక విలేకరి ప్రస్తావించగా, ఆయన, "నా కా విషయంపై వాదోపవాదాలను దిగడానికి యిష్టం లేదు అయితే ప్రజా కార్యాలలో పార్లానే సందర్భంలో నైతిక ప్రమాణాలను ప్రాముఖ్యతనిస్తాను" అన్నారు.

ఈ మొత్తం అంశాలపై కొద్దిరోజుల్లో తన తీర్పును వ్రాతలో పెట్టగలనన్నారు.

శ్రీ కైరాన్‌పై వచ్చిన ఫిర్యాదు విచారణలో జరిగిన జాప్యానికి తనదే బాధ్యత అని చెబుతూ, యితరులు ఒత్తిడి కారణంగా యీ విలంబన జరిగిందనీ, అనుకూలం, తన ముందున్న ఈ సమస్యగురించి యోచిస్తున్నప్పుడికి దానిపై నిర్ణయానికి రావడానికి వ్యవధి తీసుకోవడం తప్పనిసరైందని ఆయన అన్నారు.

ఇంతవరకు యోచించినమేరకు స్థూలంగా ఎలాంటి అభిప్రాయానికి వచ్చారనే మరో విలేకరి ప్రశ్నకు సమాధానంగా ప్రధాని, "సరైన నిర్ణయానికు రావాలనే అనుకుంటున్నా"నని ప్రధాని జవాబిచ్చారు

శ్రీ కైరాన్‌పై సుప్రీంకోర్టు తీర్పులపై సరోపణం ప్రస్తావించి, న్యాయస్థానం యొక్క అధికారాన్ని గౌరవించవలసే వుంటుందనీ, అయితే అందులో సంబంధించినంతో పిఫలితాలు లోపాలున్నాయి తాను బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగాలేనని చెప్పాడు.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పింఛనుల పెంపుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 9

పింఛను తీసుకున్న ఉద్యోగులందరికి వారు సైనికోద్యోగులైనా పౌర ఉద్యోగులైనా అక్టోబరు 1 వ తేదీనుండి వారి పింఛనులను తాత్కాలికంగా పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది

ప్రధాని నెహ్రూ నేడు పత్రికావిలేకరులగోష్ఠిలో ఈ విషయాన్ని తెలియ జేశారు పింఛనులు తీసుకునే కుటుంబాల పరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటూందని శ్రీ నెహ్రూ తెలియజేశారు

రు 30/- లు. అంతకు తక్కువ పింఛను పొందేవారికి రు. 5/-లు, రు.75/-లు అంతకు తక్కువ పొందేవారికి రు. 7-50, రు 200/- లు అంతకు తక్కువ పొందే వారికి రు. 10/- లు ఇప్పుడు ఎక్కువవేస్తాయి.

ఇందువలన ప్రభుత్వానికి రు. 6 కోట్లు అదనంగా ఖర్చు అవుతుంది.

కుటుంబ పింఛను పథకాన్నికూడా మెరుగుపరచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తూంది ప్రస్తుతం ఈ పథకం క్రింద ప్రభుత్వ ఉద్యోగి 20 సంవత్సరాలు ఎనిచెసి మరణిస్తే ఆ కుటుంబానికి 10 సంవత్సరాలపాటు పింఛను ఇస్తున్నారు. ఇప్పుడు ఈ పథకాన్ని విస్తరించే విషయం ఆలోచిస్తున్నారు.

బ్రిటిష్ గయానా విషయమై దర్యాప్తు

పలస నిర్మూలన ఉపసంఘపు ఏకగ్రీవ నిర్ణయం

జెనీవా, అక్టోబరు 8

బ్రిటిష్ గయానా సమస్యను గురించి దర్యాప్తు జరిపేందుకు రాజ్యాంగ నిపుణులను నియోగించాలన్న ప్రతిపాదనను, పలస నిర్మూలన దర్యాప్తు సంఘం నేడు ఏకగ్రీవంగాఆమోదించింది జెనీవాకు చెందిన ఈ సంఘం నియమించిన ఉపసంఘం ఈ ప్రతిపాదన చేసింది

ఉపసంఘ నివేదికను తమ మినహాయింపులను లాంఛనంగా తెలిపిన తరువాత బ్రిటిష్ ప్రతినిధికూడా ఈ నివేదికకు తన ఆమోదాన్ని తెలిపారు.

హిందీలో హైకోర్టు జడ్జి ప్రమాణస్వీకారం

అల్లాహాబాద్, అక్టోబరు 8

అల్లాహాబాద్ హైకోర్టుచరిత్రలో మొట్టమొదటి సారిగా నిన్న ఒక న్యాయమూర్తి హిందీ భాషలో ప్రమాణస్వీకారం చేశారు.

బోనకల్లు ప్రాంతం కరువుపై వైరాసమితి తీర్మానం

వైరా, అక్టోబరు 8

ఖమ్మంజిల్లా వైరా పంచాయతీసమితి నిన్న ఇక్కడ అధ్యక్షుడు శ్రీ చింతనిప్పు సరసయ్యగారి అధ్యక్షతను సమావేశమై, వైరా బ్లాకులోని బోనకల్లు ప్రాంతమును కరువు ప్రాంతముగా ప్రకటించాలని శ్రీ కాళ మూరి సీతారామయ్యగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

తీర్మానానికి సమితి ఉపాధ్యక్షులు ఒక్కరే వ్యతిరేకించారు. (వి వి)

మదాం దిన్‌నూ ఆ పిచ్చి పౌడ్రనన్యాసులు తమకు జామే నిప్పంటించుకుంటున్నారు.

(వాషింగ్టన్ పోస్టు నుండి)

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ

జరపాలని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సూచన

పారిస్, అక్టోబరు 9

అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ "సాధారణ పంథాను" పునరుద్ఘాటించేటందుకు అన్ని దేశాల కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరిపించాలని సూచిస్తూ, ఫ్రాన్సు కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి నిన్న యిక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఆ తీర్మానంలో చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం అవలంబించుతున్న విధానాలను తీవ్రంగా నిరసిస్తూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీల సభ సాధారణ వుద్యమ సంధాను పునరుద్ఘాటిస్తూ, వుద్యమ ఐక్యతను కాపాడేటందుకు వుచితమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక ఒప్పందంపై, "చైనా నాయకులు, ఫ్రాన్స్ అధ్యక్షుడు డిగాల్, ఫ్రెంచి పెట్టుబడిదారీ వర్గాన్ని పోలిన పైఖరినే తీసుకొంటున్నందుకు, ఫ్రెంచి కమ్యూనిస్టులు తీవ్రంగా విచారిస్తున్నార"ని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

"అంతర్జాతీయ కార్మికోద్యమపు పాత్రను నిరాకరిస్తున్నందుకు", వ్యక్తి పూజా విధానాన్ని సమర్థించి బూసుదుంటున్నందుకు" చైనా కమ్యూనిస్టు నాయకులను విమర్శించుతూ, వారు 'అభయిస్తి ప్రమాదాన్ని చాలా చులకగా చూస్తున్నా'రన్నారు.

"చైనా కమ్యూనిస్టుపార్టీ శాంతియుత సహజీవన విధానం కొనసాగింపు సాధ్యతను, శాంతియుతంగా సోషల్ట్రిలక్ష్యాన్ని చేరుకోగలవకాశాలపట్ల అపనమ్మకాన్ని" కల్పించుతూ, ప్రజా సామాన్యాన్ని నిరాశావాదంలోనికి దిగజారుతున్నదనీ, వారి సంఘటనను చెల్లాచెదరు చేస్తున్నదనీ, యీ తీర్మానం విమర్శించింది.

వెరవాల్ పట్టణంలో నిషేధాజ్ఞలుజారీ

కొట్లాటల ఫలితంగా

రాజకోట, అక్టోబరు 8

ఇక్కడికి రెండువందల కిలోమీటర్ల దూరంలో వున్న వెరవాల్ పట్టణంలో అయిదు గుడుకు మించి ఒకచోట గుమిగూడరాదనీ కత్తులు, కఠారులు ఎవరిచేతుల్లోనూ వుండరాదనీ నిషేధించుచూ 144 సెక్షన్ విధించారు.

ఈ నిషేధాజ్ఞ పదిహేను రోజుల పాటు అమలులో వుంటుంది.

లాటీలు, కొట్లాటలు జరిగిన మీదట ఈ నిషేధాజ్ఞలను జారీచేశారు ఆ సందర్భంలో ఆదుగురు లాటీ దెబ్బలకు గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో జేర్చారు

దుకాణాదారులలోని రెండు గ్రూపులవారి మధ్య గత ఆదివారంనాడు ఘర్షణ జరగడంతో పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తోంది అహమ్మదాబాద్‌నుండి పోలీసులను రప్పించారు.

ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తోంది అహమ్మదాబాద్‌నుండి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెరవాల్ వెళ్ళారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు

ఎ.పి.టి.యు.సి. అధ్యక్ష, కార్యదర్శుల తీవ్రనిరసన

హైద్రాబాద్, అక్టోబరు 9

రాష్ట్ర ప్రభుత్వం, న్యాయమైన సందర్భాలలో సైతం కార్మిక వివాదాలలో జోక్యం కల్పించుకొని సమస్యల పరిష్కారానికి పూనుకొన నిరాకరిస్తున్నదనీ, యిటీవల చాలా సందర్భాలలో యీ ప్రభుత్వపు, కార్మిక వ్యతిరేక వైఖరి నిర్దిష్టంగా రుజువైందని, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కె. యల్ నరసింహం (యం. పి.), శ్రీ యన్. సత్యనారాయణరెడ్డి నేడిక్కడ జరిపిన ఒక సంయుక్త పత్రికా గోష్ఠిలో వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా యజమానులకు అనుకూలమైన వైఖరిని తీసుకొన్న సందర్భాలను వారు పుదహరించారు.

స్థానిక జీవనీరింగ్ కార్మికులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం జోక్యం కల్పించుకోకుండా తాత్సారం చేస్తూ వచ్చి, యిప్పుడు తన జోక్యాని ముందుగానటరుతూ సమ్మె విరమణ ప్రతిపాదన చేస్తున్నందుకు వారు తమ నిరసనను తెలియజేశారు

ఈ ఫ్యాక్టరీ కార్మికులు ప్రత్యక్ష సంప్రతింపులు, కార్మికశాఖ సహకారాన కృషి చేసి ఏలమైన ఒదుపరి మాత్రమే సమ్మెకు తలపడ్డారనీ, వివాదాన్ని పరిష్కర్తకు నివేదించాలన్న కార్మిక సంఘం సూచనను సైతం యజమానులు తిరస్కరించారని చెప్పారు. కాగా సమ్మె విరమించితే తప్ప పరిష్కారానికి మార్గం చేపట్టని ప్రభుత్వం వాదించబూనడం అక్రమమనీ, యిది వారి యజమానుల అనుకూల వైఖరినే బహిర్గతం చేస్తున్నదన్నారు.

యూనియన్ల గుర్తింపు

యూనియన్ల గుర్తింపులో రాష్ట్రప్రభుత్వం స్వయంగా పారిశ్రామిక క్రమశిక్షణా నిబంధనలను పుల్లంఘించుతున్నదని చెబుతూ, అందుకు తార్కాణంగా, రాష్ట్రంలోని మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్, హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ వంటి సంస్థల గుర్తింపు నిరాకరణను వారు పేర్కొన్నారు కార్మిక శాఖ యీ సంఘాలన్నింటికి ప్రాతినిధ్య ప్రతిపత్తిని నిర్ధారణ చేసినప్పటికి, ప్రభుత్వం వీటిని గుర్తించ నిరాకరించడం, దాని కార్మిక వ్యతిరేక విధానానికి నిదర్శనంగా వారు వివరించారు.

రిక్రూటింగ్ మెంట్లు

పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని సైతం పుల్లంఘించుతూ ప్రభుత్వం, హైవేస్, ఎలక్ట్రిసిటీ శాఖలలో కార్మికులను రిక్రూటు చేస్తున్నదనిగూడా కార్మిక నాయకులు వివరించారు.

స్వస్తిక్ యింజనీరింగ్ కార్మికులు తమకు ఆనవాయితీగా యిచ్చే బోనసును డిమాండుచేసినందుకు యజమానులు ఫ్యాక్టరీలో లాకౌట్ ప్రకటించినప్పటికి, ప్రభుత్వం జోక్యం కల్పించుకొన నిరాకరిస్తున్నందుకు వారు తమ నిరసనను తెలియజేశారు.

యు. పి. మంత్రివర్గ నిర్మాణ సమస్య

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమాలోచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నేడు ఇష్టాగోష్ఠిగా సమావేశమై పార్టీని పటిష్టవంతం చెయడానికి బోర్డు సభ్యులకు నిర్దిష్టమైన కార్యక్రమాలను అప్పగించే విషయమై చర్చలు జరిపింది.

ఉత్తరప్రదేశ్‌లోని ఎరికామాలను గురించి బోర్డు కొద్దిగా చర్చించినట్లు తెలుస్తోంది. ఆ రాష్ట్రంలోని పార్టీలోని రెండుగ్రూపులమధ్య సమాధానం కుదర్చడానికి ప్రయత్నించిన శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మరల శ్రీమతి సుచేత కృపలానీతో సంప్రతింపులను కొనసాగిస్తారు ఆమె ప్రస్తుతం యిక్కడే వున్నారు.

పార్లమెంటరీ బోర్డు రేపు తిరిగి సమావేశమయ్యేటప్పటికి మరొక గ్రూపు నాయకుడైన శ్రీకమలపతి త్రిపాఠిని ఇక్కడికి రావలసిందిగా కబురు పంపారు.

బోర్డు సమావేశం పూర్తికాగానే శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రధాని నెహ్రూను కలుసుకొని సంప్రతించారు.

ఎత్రికలవారి ప్రశ్నలకు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా సమాధానమిస్తూ, ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం ఏర్పాటు విషయంలో రెండు సూత్రాలు పాటించవలసి వుందన్నారు ఒకటి మంత్రుల సంఖ్య 20 కి మించరాదు. రెండు : అది పార్టీ మొత్తానికి ప్రాతినిధ్యం వహించగలగాలి.

వర్కింగ్‌కమిటీ, పార్లమెంటరీ బోర్డులు రెండూ మరల రేపు సమావేశ మవుతాయి

ఈవేళ జరిగిన సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షుడు కాక కామరాజ్, జగజీవన్‌రామ్, యిర్గాదేశాయి, శ్రీమతి ఇందిరాగాంధీ, కాంగ్రెసు కార్యదర్శులు కె. కె. షా, జగన్నాథరావు చంద్రిక హాజరయ్యారు.

ఈ పట్టణంలో ఉద్రిక్తవాతావరణం ఏర్పడింది పెండ్లనే జనాగడ్జిల్లానుండి, రాజకోటనుండి పోలీసులను రప్పించారు.

ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తోంది అహమ్మదాబాద్‌నుండి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెరవాల్ వెళ్ళారు.

బ్యాంకుల జాతీయ కరణ సమస్య

ఆర్థికమంత్రికి తానెట్టి సూచనలు చేయలేదనినెహ్రూ

న్యూఢిల్లీ, అక్టోబరు 9

బ్యాంకులను జాతీయం చేయవలసిందిగా తాను ఆర్థిక మంత్రికి సూచించానని బొంబాయి నుండి వెలువడే ఒక వార పత్రికలో వచ్చిన వార్త నిజంకాదని ప్రధాని నెహ్రూ నేడు పత్రికా గోష్ఠిలో అన్నారు.

మళ్లీ కొలంబో దేశాల సమావేశం జరగాలని సుక్రుమా ప్రతిపాదన

పత్రికా గోష్ఠిలో శ్రీ నెహ్రూ ధృవీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 9

భారత-చైనా వివాదాన్ని పరిష్కరించేందుకు కొత్తగా ప్రయత్నాలుచేసే నిమిత్తం కొలంబో రాజ్యాలు మరొక సమావేశాన్ని ప్రతిపాదిస్తూ ఘనా అధ్యక్షుడు సుక్రుమా తనకు లేఖ వ్రాసిన మాట నిజమేనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ధృవపరిచారు.

చైనాతోకూడా భారతదేశం కొలంబో సమావేశంలో పాల్గొనే సమస్య లేనేలేదని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు కొలంబో ప్రతిపాదనలను చైనాచే అంగీకరింపచేయడమే కొలంబో రాజ్యాలు చేయవలసినపని

ప్రశ్న కొలంబో రాజ్యాలతోపాటు, భారత, చైనాలను సమావేశ పరచాలని ఘనా అధ్యక్షుడు ప్రయత్నించాడా? అటువంటి ప్రతిపాదన తస్తే,భారతదేశం సమావేశంలో పాల్గొంటుందా?

శ్రీ నెహ్రూ అది సరైన వార్త అని నేనన్నారు ఈ సమస్యను గురించి ఆలోచించేందుకు కొలంబో రాజ్యాల సమావేశం జరగాలని ఘనా అధ్యక్షుడు సుక్రుమా ఆయా దేశాల అధినేతలకు లేఖలు వ్రాసినట్టు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఘనా రాయబారి నేడు అనేకసార్లు కైరో అధికార్లతో చర్చలు జరిపారు

గురువారంనాడు శ్రీమతి సిరిమావో ఇక్కడికి వచ్చినప్పుడు ఈ ప్రతిపాదన తర్కకు రావచ్చునని అనుకుంటున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

కొలంబో రాజ్యాలకు సుక్రుమా లేఖలు

మరోసారి సమావేశం కావాలని కోరుతూ

కైరో, అక్టోబరు 8

చైనా, భారత సరిహద్దు వివాదాన్ని గురించి మరోసారి సూతనంగా చర్చించేందుకు కొలంబో రాజ్యాల సమావేశం జరగాలని ఘనా అధ్యక్షుడు సుక్రుమా ఆయా దేశాల అధినేతలకు లేఖలు వ్రాసినట్టు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఘనా రాయబారి నేడు అనేకసార్లు కైరో అధికార్లతో చర్చలు జరిపారు

గురువారంనాడు శ్రీమతి సిరిమావో ఇక్కడికి వచ్చినప్పుడు ఈ ప్రతిపాదన తర్కకు రావచ్చునని అనుకుంటున్నారు.



పెండితెర సహా. 136 పేజీలు. 1/4 క్రౌనుసైజు, ఒకరూపాయి. పోస్టేజి రు. 20 న. పై. మధుబుక్స్, విజయవాడ-2.

విశాలాంధ్ర

అమెరికాలో భుట్టో మంతనాలు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో అమెరికన్ ప్రభుత్వాధికారులతో దీర్ఘమంతనాలుజరిపారు తమ దేశానికి భారతదేశంనుండి "దురాక్రమణ ప్రమాదం" వున్నట్లుగానూ, నిజంగానే తాము భయపడుతున్నట్లుగానూ చెప్పుకుంటూ ప్రచారం దోషనలు సాగించడం పాక్ నాయకులకు పరిపాటయింది. వాషింగ్టన్ పత్రికా విలేకరుల సమావేశంలో భుట్టో వాటినే పునశ్చరణ చేశారు.

భారత దేశానికి పశ్చిమరాజ్యాలు ఆయుధ సహాయం యివ్వడంపల్ల, పశ్చిమ ఆసియా కూటమిలోనూ, ఆగ్నేయాసియా కూటమిలోనూ సభ్యురాలుగా పాకిస్తాన్ బాధ్యతలు నెరవేర్చడం కష్టతరమవుతూందని భుట్టో చెప్పుతున్నారు.

చైనాతో సరిహద్దు ఒడంబడిక విమానయాన ఒడంబడికలను పాకిస్తాన్ ప్రభుత్వం చేసుకున్నందువల్ల అమెరికాలో ఏర్పడిన సందేహాలను తొలగించడానికే భుట్టో వాషింగ్టన్ పర్యటన వుద్దేశించబడింది. చిరకాలంగా యుద్ధకూటాల్లో మిత్రుడైన పాకిస్తాన్ ప్రభుత్వ నివేదనలను అమెరికా ప్రభుత్వం ఆలకించింది. చైనా ప్రభుత్వంతో తమకుఎలాంటి సైనిక ఒప్పందం లేదనీ, సైనిక సహాయం పట్టే అవకాశం లేదని నచ్చచెప్పి,అమెరికానుండి ఎక్కువ సహాయం అర్థించడానికి భుట్టోచేసిన ప్రయత్నాలు ఫలించనట్లుగానే కన్పించుతోంది. పాక్ విమానాశ్రయాల నిర్మాణానికిచ్చే అమెరికా సహాయం ఆపుచేయకుండా, సత్వరమే యిచ్చేందుకు కెన్నెడీప్రభుత్వం అంగీకరించడమే యిందుకు నిదర్శనం.

అమెరికా ఉప విదేశాంగమంత్రి జార్జిబాల్, సైనికాధికారుల చైర్మన్ జనరల్ టైలర్ నవంబరులో పాకిస్తాన్‌కు రాబోతున్నారు. గతసెప్టెంబరులోనే పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో జార్జిబాల్ సంప్రదింపులు జరిపివెళ్ళాడు అంకారాలో జరిగే పశ్చిమాసియా కూటమి సమావేశానంతరం తిరిగి పాకిస్తాన్ రాబోతున్నారంటే, అమెరికన్ సామ్రాజ్యవాదులు పాకిస్తాన్‌తో మరింత సన్నిహిత సంబంధాలను పెట్టుకోవాలనే లక్ష్యంతోనేకావచ్చు.

దీనితోపాటు తమ మిత్రులకు తోడ్పడే దృష్టితో అమెరికన్ సామ్రాజ్యవాదులు భారతదేశంపై ఒత్తిడి తెస్తారు. జమ్మూ కాశ్మీర్‌ను విభజించాలనీ, కాశ్మీర్ లోయను పాకిస్తాన్‌కు ధారాదత్తం చేయాలనీ అమెరికన్ అధికారులు మరల రాజీ పేరాలను ప్రారంభించుతారు. కాబట్టి భారతప్రజలు అప్రమత్తులై వుండటం అవసరం.

కాశ్మీర్ భారత దేశంలో భాగమనీ, కాశ్మీర్ విభజనకు అంగీకరించమనీ, భారత ప్రభుత్వం స్పష్టపరచాలి. ఈ విషయంలో ఇతరుల బోధ్యాన్నిగాని, రాజీ పేరాలనుగాని సహించమని ప్రజలంతా ఎలుగెత్తి చాటాలి.

దొంగగా రవాణా అవుతున్న కంట్రోలు సరకు పట్టివేత

యువజనసంఘం చొరవ ఫలితంగా గుంటూరుజిల్లా అధికారుల గట్టిచర్య

గుంటూరు, అక్టోబరు 8

గుంటూరులోని మెటల్ ప్రైస్ వర్క్సు లిమిటెడ్" వారు సెప్టెంబరు 20, వ తేదీ రాత్రి దొంగతనంగా మూడు లారీలలో కర్మాగారం పంపిస్తున్న టిన్‌ప్లేట్సును కట్టుదిట్టమైన యువజన సంఘం కార్యదర్శి శ్రీ యం. కె. మోహనరావు, మరికొందరు కార్యకర్తలు కలసి పట్టుకొన్నారు టిన్‌ప్లేట్స్ కంట్రోలు సరకు, కోటా పద్ధతులపై కఠినంగా చేయబడుతున్నది. యీ లారీలలో అడుగున యీ టిన్‌ప్లేట్సు కట్టబడి వుంచి, పైన దట్టాలను పేర్చి తీసుకొని వెళ్ళుచుండగా, చౌకీ పోస్టువారికి ముందుగా యువజన కార్యకర్తలు సమాచారం అందించి, యీ సరుకు పట్టుండగలిగారు. చౌకీ పోస్టునుంచి లారీలు తప్పించుకొని పోకుండగా యువజన కార్యకర్తలు రాత్రంతా కాపలా వున్నారు.

పరిశ్రమల డైరెక్టరు, స్థానిక పోలీసు అధికారుల ఉపేక్ష

సరకు లారీలపైకి యెగుమతి అగుచుండగానే, యీ యువజన కార్యకర్తలు, స్థానిక పోలీసు అధికారులను, పరిశ్రమల సహాయ డైరెక్టర్‌ను (కన్నావారికోట) కలుసుకొనగా ప్రయత్నించారు గాని లాభంలేకపోయినది. అందుపై, కార్యదర్శి మోహన్‌రావు, స్థానిక కాంగ్రెస్ సభ్యులైన శ్రీ కనపర్తి నాగయ్యగారిని ఆ అర్ధరాత్రివేళ లేపి, ఆయనను వెంటబెట్టుకొనివచ్చి, తిరిగి పరిశ్రమల సహాయ డైరెక్టరుతో సంప్రదించుటకు ప్రయత్నించగా, డైరెక్టరు యెంతకూ లేచి బైటికి రాలేదు డైరెక్టరు తలనొప్పితో పడుకొనివున్నట్లు ఆయన కార్యం తెలియజేసినది.

అప్పటికి రాత్రి సుమారు రెండు గంటలు కాబోతోంది. ఇక ప్రయోజనంలేదని శ్రీ నాగయ్యగారు, శ్రీ మోహన్‌రావుగార్లు టెలిగ్రాఫ్ ఆఫీసుకు వచ్చి, వెంటనే జిల్లాకలెక్టరుకు, జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు, పరిశ్రమల సహాయ డైరెక్టరుకు టెలిగ్రాముల ద్వారా యీ విషయాన్ని తెలియజేశారు.

దానిపై అధికార్లువెంటనే తగువర్యలు తీసుకొన్నారు. ఎలితంగా హైద్రాబాద్‌నుంచి నిన్నటిరోజున సి ఐ డి కైస్రూంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. రామమూర్తిగుంటూరువచ్చి, మెటల్‌ప్రైస్ వర్క్సు లిమిటెడ్ వారి మరికొందరు గోడౌనులో పుంచబడిన టిన్‌ప్లేట్స్ (ఒక లారీలో యెగుమతి చేసినవి) స్వాధీనపర్చుకొని, ఆ కంపెనీ మేనేజరును, సూపర్‌వైజరును అరెస్టుచేసి, రిమేండుకు నిన్ననే ఉంచారు యీ రోజున వారిని జామీనుపై విడుదలచేసినట్లు తెలుస్తున్నది.

నేనును శ్రీరామమూర్తి దర్యాప్తు చేస్తున్నాడు. టిన్‌ప్లేట్సు కలకత్తానుంచి దిగుమతి జేసుకొంటున్నట్లు తెలియుచున్నది.

యీ సంపెనీలో పనిచేస్తున్న 80 మంది కార్మికులలో 55 మందిని కొంతకాలంగా తీసివేసి,మిగిలిన 25 మందికోసే పనిచెసాగిస్తున్నారు

'జీతంలో 25 శాతం బోనసుగా ఇవ్వాలి'

రక్షణ పరికరాల ఉత్పత్తి కార్మికుల మహాసభ తీర్మానం

జబల్‌పూర్, అక్టోబరు 8

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న దృష్ట్యా తమ జీతాలలో 25 శాతం బోనసుగా ఇవ్వాలనిఫారతీయ రక్షణోత్పత్తి సంస్థలకు చెందిన కార్మికుల మహాసభ నేడు తీర్మానించింది.

రక్షణ పరికరాల ఫ్యాక్టరీలవద్ద చౌకడిపోలు తెరవాలనీ, ఆ డిపోలను ముందుగా ప్రభుత్వమే స్వాధీనంచేసి తరువాత కో ఆపరేటివ్‌లకు యివ్వాలని కోరింది

రక్షణ ఉత్పత్తి పరికరాల ఫ్యాక్టరీలలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని తమకుకూడా అమలు జరపాలని కోరింది.

2 వ వేతన నిర్ణాయక సంఘం సిఫారసులను అమలు జరపాలి, 3 వ వేతన నిర్ణాయక సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనీ కోరింది.

హిందీతోపాటు ఇంగ్లీషునుకూడ వ్యతిరేకించండి

డి. యం. కె. కు లోహియా సలహా

కోయంబత్తూరు, అక్టోబరు 8

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజాజీ ద్రవిడ మున్నేత్రకజగం నాయకుడు శ్రీ అన్నాదురై హిందీని వ్యతిరేకించటంతోపాటు ఇంగ్లీషుభాష కొనసాగింపును కూడా వ్యతిరేకిస్తే తనకు అభ్యంతరం లేదని సోషలిస్టు నాయకుడు డాక్టరు లోహియా నేడిక్కడ అన్నారు.

'హిందీ సామ్రాజ్య వాదానికి" వ్యతిరేకంగా డి. యం. కె. పాగించే ప్రత్యక్ష చర్యకు శ్రీ లోహియా ప్రస్తావిస్తూ ఇది "ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనగా" రూపొందాలని ఆయన అన్నారు.

'ఇంగ్లీషును తొలగించవలెనే' సరితుపై శ్రీ రాజాజీ, శ్రీ అన్నాదురై సూచించే దేనినైనా తాను సంగీకరిస్తానని శ్రీ లోహియా అన్నారు.

ఉమ్రేడ్ వద్ద థర్మల్ పవర్ స్టేషన్

మహారాష్ట్ర పరిశ్రమలమంత్రి వెల్లడి

నాగపూర్, అక్టోబరు 8

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో ఉమ్రేడు బొగ్గుగనుల ప్రాంతంలో ఒక సూపర్ థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నెలకొల్పే ప్రతిపాదన వున్నాయని మహారాష్ట్ర పరిశ్రమలశాఖామంత్రి శ్రీ యస్ కె. వాన్‌ఖేడే నేడిక్కడ పత్రికల వారితో అన్నారు.

ఈ కేంద్రం 600 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదు. ముప్పయి, నలభై కోట్ల రూపాయల వరకు ఖర్చులుంటాయి.

కేంద్రానికి అవసరమైన నీరు, బొగ్గు సరఫరాలను గురించి అందవలసివేసే పని పూర్తి అయిందని క్రీవాన్‌ఖేడ్ అన్నారు. నాల్గవప్రణాళిక ప్రారంభంనాటికే కేంద్ర అనుమతిని సంపాదించుకొనేటందుకు ఇప్పటినుంచి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధవహించి పనిచేస్తున్నది.

థాపర్ శెడా థర్మల్ స్టేషన్ ఉత్పత్తి శక్తి 60 మెగావాట్లనుండి 120 మెగావాట్లకు మూడవ ప్రణాళికా కాలంలోనే పెంచుతున్నారు నాగపూర్ చుట్టుపట్ల నెలకొల్పుతున్న రక్షణ పరిశ్రమల అవసరాలకై ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు.

వార్దావద్ద నెలకొల్పే భారీ నిర్మాణాల ఫ్యాక్టరీకి రాష్ట్రప్రభుత్వానికి అనుమతి లభించిందని ఆయన అన్నారు. ఒకటి రెండు నెలలలో నిర్మాణ కార్యక్రమం మొదలవుతుందని ఆయన అన్నారు. ఒకటి రెండు నెలలలో నిర్మాణ కార్యక్రమం మొదలవుతుంది

మాటల్లో "సత్యంవద" చేతల్లో "సత్యంవధ"

ఢిల్లీ మహావిజ్ఞాపనయాత్ర సినిమా వార్తా చిత్రంపై ప్రభుత్వ నిషేధం అసంగతం

నెహ్రూ ప్రభుత్వ పోలీకవిధానాలను వ్యతిరేకిస్తూ, నెహ్రూను ప్రభుత్వాధికారనుండి తొలగించాలని కోరుతూనూ ఆగస్టు 14 వ తేదీన జనసంఘం ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శనను సినిమా వార్తా చిత్రంగా దేశమంతటా చూపటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేకపోయింది. కాని ప్రజల యిబ్బందులు తెలియజేస్తూ ఒక మహావిజ్ఞాపనను పార్లమెంటుకు సమర్పించేందుకు కమ్యూనిస్టుపార్టీ నడిపిన మహాయాత్రనుచూపే సినిమావార్తాచిత్రాన్ని ప్రభుత్వం నిషేధించింది.

భారతప్రభుత్వ ఫిల్మ్స్ డివిజన్ తయారు చేసిన ఒక సినిమా వార్తా చిత్రాన్ని సినిమా హాళ్లల్లో ప్రదర్శించకుండా నిషేధించవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర హోమ్ శాఖ ఒక ఉత్తరువును జారీచేసి ఒక అసాధారణ చర్య తీసుకుంది. ఈ వార్తాచిత్రంలో సెప్టెంబరు 13 వ తేదీన భారత కమ్యూనిస్టుపార్టీ పార్లమెంటువద్దకు నడిపిన మహావిజ్ఞాపన యాత్ర దృశ్యం ఉంది.

కమ్యూనిస్టులు నడిపిన ఈ మహా విజ్ఞాపన యాత్రకు యిచ్చిన ప్రచారానికి శ్రీ మహావీర్ త్యాగి అధ్వర్యాన పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులు కొందరు తెల్పిన అనుమతి ఫలితంగా హోమ్‌శాఖ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తూంది. వీరు ఈ మహావిజ్ఞాపన యాత్రకు యిచ్చిన ప్రచారం గురించేకాక అందులో పాల్గొన్న ప్రదర్శకుల సంఖ్య గురించి, మహావిజ్ఞాపన పత్రంపై సంతకాలుచేసిన వారిసంఖ్య గురించి కూడా ఈ సినిమా వార్తా చిత్రంలో అతిశయోక్తి వున్నాయని వీరు ఆరోపించారు.

భారత ప్రభుత్వ సమాచార, ప్రాచ్యాస్వింగ్ శాఖక్రింద ఉన్న ఫిల్మ్స్ డివిజన్, విభిన్న దేశాలనూ, విదేశాలలోను జరిగే సంఘటనలను వార్తా చిత్రాలుగా ప్రదర్శించుతుంది. ఈ వార్తా చిత్రాలను "ఇండియన్ న్యూస్ రివ్యూ" అన్న శీర్షికక్రింద విడుదలచేస్తారు. అందుచేత భారత రాజధాని నగరంలో జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనలలో ఒకటిగా, కడకు కమ్యూనిస్టు వ్యతిరేకులచేతకూడాఆంగీకరింపబడిన తమమహావిజ్ఞాపన యాత్ర గురించి ఫిల్మ్స్ డివిజన్‌వారు ఒక వార్తాచిత్రాన్ని తీయడం సహజమైన విషయమే.

వార్తాచిత్రంలో చూపినది...

అయితే ఈ వార్తాచిత్రంలోచూపినది ఒక్క దృశ్యం, అక్షరాలా ఒకే ఒక దృశ్యం దీనిని "సంక్షిప్త" వార్తలలో చేర్చారు. దీనిసంఖ్య ఇండియన్ న్యూస్ రివ్యూ నెం 780. దీని నిడివి 51 అడుగులు మాత్రం. తెరపై మొత్తం వార్తాచిత్రం నడిచేది 10 నిముషాలయితే మహావిజ్ఞాపనయాత్ర వార్తా చిత్రం నడిచేది 32 సెకండ్లకాలం మాత్రం. ఈ వార్తా చిత్రం గురించి తమిళంగా వ్యాఖ్య చేయబడింది.

"భారత కమ్యూనిస్టుపార్టీని బలపరిచే లక్షమంది దేశమంతటనుండి వచ్చి న్యూఢిల్లీలో పార్లమెంటు పద్దకు యాత్ర జరిపి ఒక మహావిజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. 1 కోటి 2 లక్షలమంది సంతకాలు చేసిన 400 మూటలుగల ఈ ప్రజల కోర్కెల పత్రంలో ఇతర విషయాలతోబాటు జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలనీ, నిర్బంధ పాడుపుపథకాన్ని రద్దుచేయాలనీ, కీలకమైన ఆర్థికవనరులను జాతీయం చేయాలనీ కోరారు"

ఢిల్లీలో అనారు జరిగిన బ్రహ్మాండమైన కమ్యూనిస్టుపార్టీ మహావిజ్ఞాపనయాత్ర చూసిన ఎవరికైనా సరే ఈవ్యాఖ్య చప్పగాను, నిస్తేజంగాను ఉన్నదని అంగీకరించితీరుతారు. అనాటి మహావిజ్ఞాపనయాత్ర ఎంత సంఖ్యాబాహుళ్యం కల్గిందో అంత క్రమశిక్షణాయుతంగాను రాజధానీ నగర వీధులవెంట సాగిందని అంగీకరిస్తారు.

కాని శ్రీ త్యాగి ఆయన మిత్రులు ప్రభుత్వం ఈ మహావిజ్ఞాపన యాత్రగురించి 'లేనిపోని ప్రచారం" చేసిపెడుతుందని ఆరోపిస్తున్నారు.

ఆమోద ముద్ర

ఇదేదో ఫిల్మ్స్ డివిజన్‌కుచెందిన ధాయా చిత్రగ్రహణాలు మహావిజ్ఞాపన యాత్రగురించి కొన్ని దృశ్యాలు తీశారు. కనుక ఈ వార్తా చిత్రం ప్రదర్శనకు రాలేదు. ప్రదర్శించడానికి ముందు ఎవరెవరి ఆమోదం పొందవలసి ఉన్నదో వారందరి ఆమోదాన్ని ఇది పొందింది. సినిమా చిత్రాల కేంద్ర సెన్సార్‌బోర్డువారు సర్వత్రా దీని ప్రదర్శనకు ("యు" సర్టిఫికెట్) ఆమోదముద్ర వేశారు. అంటే దీని అర్థం ఇందులో అసహజతరమైనది, విద్రోహకరమైనది ఏదీ లేదని అంగీకరించి దన్నమాట. సెన్సార్ బోర్డు తరువాత, సినిమాచిత్రాల ప్రభుత్వసలహా సంఘం సెప్టెంబరు 18 వ తేదీన మహావిజ్ఞాపన, యాత్రా చిత్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆమోదం తెలిపింది.

ఈ వార్తాచిత్రాన్ని సెప్టెంబరు 20 వ తేదీన దేశమంతటా విడుదల చేశారు. ఒకవారం రోజులపాటు అన్ని సినిమాహాళులలోను దీనిని ప్రదర్శించారు. అటుపిమ్మటనే శ్రీ మహావీర త్యాగి అధ్వర్యాన పార్లమెంటు కాంగ్రెస్‌సభ్యులు ఈ వార్తాచిత్రంపై దాడి చేశారు. మామూలుగా ప్రభుత్వయంత్రాంగంలోఉండేతతంగం,కాలయాపనలకు విరుద్ధంగా, కొన్నిగంటలలోహోమ్‌శాఖ ఈ సినిమా వార్తాచిత్రం ప్రదర్శనాన్ని నిషేధించుతూ ఉత్తర్వు జారీచేసింది.

ఉపసంహరణకు

ఈ సినిమా వార్తాచిత్ర ప్రదర్శనను నిషేధించడంలో చూపిన "అపవిత్రమైన" శీఘ్రగమనం ఇదే తరగతిలో చేర్చ దీర్ఘకాల మరొక సినిమా వార్తాచిత్రం విషయంలో హోమ్‌శాఖవారుగాని, శ్రీ త్యాగి, ఆయన మిత్రబృందంగాని పిందుకు ప్రదర్శించలేదో బాలా విచిత్రంగా కనుపిస్తుంది. ఇది ఇండియన్ న్యూస్ రివ్యూ నెం. 776. భారత ఫిల్మ్స్ డివిజన్‌వారు ఈ రెండవ కాపీకు వార్తాచిత్రాన్ని ఆగస్టు 23 వ తేదీన దేశమంతటా విడుదల చేశారు. ఇది పార్లమెంటు భవనం ఎదుట ఆగస్టు 14 వ కాంగ్రెస్, కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు సంయుక్తంగా జరిపిన ప్రదర్శనం గురించి.

ఆగస్టు 14 వ జరిగిన ఈ ప్రదర్శనలు సెప్టెంబరు 13 వ తేదీన జరిగిన కమ్యూనిస్టు పార్టీ ప్రదర్శనముందు ఎంత అల్పమాత్రమైనవో ఈ రెండు ప్రదర్శనలు చూసినవారికి తెలుసును. కాని ఆగస్టు 14 వ తేదీ ప్రదర్శనలకువిన్నఅడుగుల నిడివినియిచ్చారుగా ఎంతకాలం తెరపై చూపారు దీనికి 56 అడుగులు యిచ్చారు 35 సెకండ్లకాలం చూపారు. అంటే కమ్యూనిస్టుపార్టీ మహావిజ్ఞాపన యాత్రతో పోల్చిచూస్తే దానికంటే అతివిన్నదైన ప్రదర్శనలకు అయిదరుగులవిక్కువ నిడివి, 3 సెకండ్లు ఎక్కువకాలం యిచ్చారన్నమాట. ఈకాంగ్రెస్-కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ప్రదర్శనల గురించి ఎంతఘనంగా వ్యాఖ్య చెప్పారో చూడండి.

"పార్లమెంటు ఎదుట యాత్ర, రాజకీయ పార్టీలు జరిపిన తీరులో ప్రదర్శనలు. ప్రభుత్వ విధానాలలో విశ్వాసాన్ని ప్రకటిస్తూ కాంగ్రెస్ పెద్ద ప్రదర్శన నడిపింది. ప్రభుత్వాన్ని విమర్శించుతూ ఇంచుమించు అంత సంఖ్యాబలంగలప్రదర్శనను ప్రతిపక్ష పార్టీలు జరిపాయి. ఈ రెండు ప్రదర్శనలవారు పార్లమెంటుపద్దకువచ్చి, జాతీయ ప్రాతినిధ్య సంస్థకు తమ తమ దృక్పథాలను తెలియజేశాయి"

ఆగస్టు 14 వ తేదీన జనసంఘం అధ్వర్యాన జరిపిన ప్రతికూల ప్రదర్శన, నెహ్రూ ప్రభుత్వం అనుసరించుతున్న మౌలిక విధానాలకు వ్యతిరేకమైనదని అందరికీ తెలుసును జనసంఘప్రదర్శకులు నెహ్రూను అధికారం, నుండి త్రోసివేయాలని డిమాండు చేశారు (ఇందుకు విరుద్ధంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల యిబ్బందులను తెలియజేస్తూ ఒకవినతిపత్రాన్ని దేశంలోని అత్యున్నతమైన ప్రాతినిధ్య సంస్థకు సమర్పించడానికి వచ్చింది)

బూర్జువా పత్రికలసైతం నిరసించిన చర్య

"హైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక" అక్టోబరు 1 వ తేదీన ఇలా వ్యాఖ్యానించింది

"తమఆలోచనకు అనుగుణ్యంగా లేనన్నంత మాత్రాన, వార్తలను, సంఘటనల చిత్రణలను అధికారులు సెన్సార్ చేయడం మొదలుపెడితే అదినిజంగా భారతదేశానికి చాలా దురదృష్టకరమైనరోజు. వార్తలపట్ల ఇట్టి వివక్షత చూపేది నిరంకుశ ప్రభుత్వాలు తప్పితే ప్రజాస్వామిక విధానాలుగల ప్రభుత్వాలు కావు."

"సెప్టెంబరు 13 మహావిజ్ఞాపన యాత్ర ప్రభుత్వ సినిమా వార్తాచిత్రంగా తీయదానికి, చూపడానికి నిస్సంశయంగా సముచితమైన విషయం ఈ ప్రదర్శన ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించడానికి అయినంతమాత్రాన దానిని ప్రదర్శననుండి మినహాయించడం తగదు. "సత్యం వద" అన్న ప్రభుత్వ ఆశయం ఈ వార్తాచిత్రంలో 'సత్యం వధ' అయింది. ఈ వార్తాచిత్రాన్ని నిషేధించడం వలన ప్రాథమిక సత్యాలు, ప్రజాస్వామిక హక్కులు, వార్తా స్వాతంత్ర్యత అణచివేయబడినాయి"

"హిందూస్తాన్ టైమ్సు" పత్రిక అక్టోబరు 3 వ తేదీనసంపాదకీయంలో ఇలావ్రాసింది.

"ప్రచార సాధనాలపై నిరంతుశ ప్రభుత్వఉద్యోగుల నిర్బంధం ఎంత ఎక్కువగా ఉన్నదో, ఎంత అసమర్థతతో దీనిని కొనసాగిస్తున్నారో కమ్యూనిస్టుపార్టీ మహావిజ్ఞాపన ప్రదర్శనంగురించిననినిమా వార్తా చిత్రాన్ని ఉపసంహరించడంలో బైటపడినంతగా ఇటీవల ఎన్నడూ బైటపడలేదు.కొంతమంది కాంగ్రెస్ వాదులు ఈ సినిమా వార్తా చిత్రం ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం కొనసాగిస్తూందని అభ్యంతరం తెల్పడంతో ఈ విధంగా నిషేధించారు"

భూపేష్‌గుప్త అసమ్మతి

రాజ్యసభ కమ్యూనిస్టు పక్షనాయకుడు భూపేష్‌గుప్త ఈ సినిమావార్త చిత్ర నిషేధంపై ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించారు. ప్రధానినెహ్రూకు, హోమ్‌శాఖ మంత్రికి, సమాచారం శ్రీ భూపేష్‌గుప్తాస్టాండింగ్ కాపామంత్రికి ఉత్తరాలు వ్రాస్తూ ఈ సినిమా వార్తాచిత్రాన్ని తమవిధంగా నిషేధించనందుకు అసమ్మతి తెలిపారు, హోమ్‌శాఖ ఉత్తర్వులను రద్దుచేసి తిరిగి ప్రదర్శనకు అనుమతి యివ్వాలని కోరారు

కాంగ్రెస్‌పార్టీ అనధికార సభలను సమావేశాలను నిందునను ఇంకా అనేక అహంభావము వ్యవహారాలను ఫిల్మ్ డివిజన్‌వారు తరచు వార్తా చిత్రాలుగా తీసి ప్రదర్శనకు విడుదల చేస్తుంటారని కాని ఈ ప్రత్యేక విషయంలో దాదాపు 1 కోటి మందికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం సంకుచిత హేతీకదృష్టికి పాల్పడటం విచారకరమని శ్రీ గుప్త తెలియజేశారు.

—న్యూఢిల్లీ అక్టోబరు 8

సుప్రీమా ప్రతిపాదన

(1 వ పేజీ తరువాయి)

అంతా అస్పష్టంగా వున్నది సమావేశానికి ఆహ్వానం అన్నీ కొంటో రాష్ట్రాలకు అందిందో లేదోనూ నాకు ఇంకా తెలియదు

కొంటో రాష్ట్రాలు తమ అభిప్రాయం వెలిబుచ్చేందుకు భంగపాటు అటువంటి సమావేశంలో పాల్గొనే అవసరం లేదని శ్రీ నెహ్రూ అన్నారు. కొంటో ప్రతిపాదనలను అంగీకరించాలా వైనాపై వత్తిడిలేదనే వారి ఎని

సమావేశం జరిగేదీ,జరగబోదీ తనకు తెలియదని ఆయన అన్నారు "ఏం జరుగుతుందో నాకు తెలియదు అని కొంటో రాష్ట్రాలకు సంబంధించిన విషయం వాటి సమావేశమద్యేదీ కూడా నాకు తెలియదు మేము కొంటో ప్రతిపాదనలను అంగీకరించాలు మరొక వర్గ తీసుకొనేందుకు ముందుగా చైనా ప్రభుత్వం వాటిని అంగీకరించవలసి వుంటుంది,

ప్రశ్న చైనాతో వ్యాపార సంబంధాలను నెలకొల్పుకొని తమ సంబంధాలను మెరుగుపరచుకోవాలని ఫ్రాన్సు, బ్రిటను, పశ్చిమ జర్మనీలు ప్రయత్నించడాన్ని మీరు గమనించారా?

వారంతా వ్యాపారస్తులని, వ్యాపారపు విషయాలపట్లనే వారెక్కువ నిశితంగా వుంటారని శ్రీ నెహ్రూ సమాధాన మిచ్చారు. వారికి, చైనాకు మధ్య ఆయుధాల విషయం ఏమైనా వున్నదేమో తనకు తెలియదుకాని, బ్రిటన్ నుండి చైనా విమానాలను కొన్నదని ఆయన అన్నారు.

చైనా ప్రమాదం కుదురుకూపం తీసుకొనవచ్చునని తానన్నమాటలను గురించి వివరించమని పత్రికా విలేకరులు కోరగా, భారత-చైనా సరిహద్దులో చైనా సైన్యాల కేంద్రీకరణ సరఫరాలు గణనీయంగా వున్నాయని ప్రధాన మంత్రి అన్నారు. ఇది గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం ఎక్కువగా వున్నది. వారి మనస్సులో ఏదో వున్నదని అనుకోవడంతప్ప దానినిగురించి మరొకలా అనుకోవడం కష్టం. వారి మనస్సుల్లో ఏదయినా వుండనై నావుండాలి. లేదా, భారతదేశం ఏదో తలపెట్టుకున్నదని వారు భయపడైనా వుండాలి, అందువలననే చైనా ఏమిచేయనున్నదా అని భారతదేశం ఆందోళన చెందుతున్నది.

"సమీప భవిష్యత్తులో వారు దురాక్రమణకు పూనుకోనరని అనుకొనేటందుకు వారు స్వయంగాచేస్తున్న ప్రకటనలు, రాజకీయ కారణాలు వున్నాయి. మనం ఈ రెండింటిని కలిసి చూడాలి."

రాజకీయ కారణాలను వివరించమని కోరగా, భారతదేశంపై కాదు దాడి చేయబోమని చైనా ప్రభుత్వం వారు పదే పదే అంటూ వచ్చారు. వారుచెబుతున్నదాన్ని నిజమని నమ్మడంకాదు. కాని, వారి మాటలనే వారు కాదంటే, అది వారికే ఎదురొస్తుంది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో సుహృద్భావాన్ని పెంపొందించుకోవాలని వారు చూస్తున్నారు. ఈ సుహృద్భావం పోతుంది.

భారతదేశంపై దాడిని ఇతరదేశాలు బలపరచలేదు. వారు అమెరికా తమ ప్రధాన శత్రువని భావించే మాట నిజమే. కాని వారిప్పుడు భారతదేశాన్ని, సోవియట్ యూనియన్‌ను అనాటనే కష్టిస్తున్నారు.

ఆ విధంగా ప్రపంచం పైపుకూస్తే, వారి

డాక్టర్ రాజారావు స్మారకనిధి

విజయవాడ, అక్టోబరు 8

విశాలాంధ్ర విజ్ఞప్తి ననుసరించి, డాక్టర్ రాజారావు స్మారకనిధికి పంపిన విరాళాలను అక్టోబరు 5వరకు ప్రకటించాము. అప్పటికి చేరిన విరాళాలు మొత్తం రు 591 లు ఆ తర్వాతపంపిన విరాళాల వివరాలను ప్రకటించుతున్నాం.

చిలకలూరిపేట నుండి ఈ క్రింది విరాళాలను పంపాయి:

శ్రీయుతులు	
గాదంశెట్టి లక్ష్మీనారాయణ	5 00
యం. పోతయ్య	5 00
కటా కోటేశ్వరరావు	5 00
యం బొల్లయ్య	5 00
యం. ఇబ్బయ్య	2 00
మద్దిశెట్టయ్య	2 00
యం. వి రాఘవయ్య	3 00
సల్లాఖల్లి వీరాస్వామి	2 00
పి సుబ్బరామయ్య	2 00
తూబాటి నరసింహారావు	2 00
యం. పాపయ్య	2 00
షాజి సత్యనారాయణ	2 00
మాదల ఆంజనేయులు	1 00
కట్టా కోటేశ్వరరావు	1 00
వెనిగళ్ళ సీతారామయ్య	1 00
తిరుమల కిట్టీబాబ్జీ	1 00
దేవరకొండ నాగభూషణం	1 00
నత్యమూర్తి న్యూస్‌ఏజెన్సీ	1 00
కె. వంకటయ్య	2 00
మానుగొండవారిపాలెం కమ్యూనిస్టుకమిటీ	5 00
మరికిపూడి సత్యనారాయణ	1 00
గ్రంధి అప్పారావు	1 00
మేదూరి కృష్ణారావు	1 00
గుండవోలు హనుమంతరావు	10 00
రామశర్మ	1 00
అభిమాని	2 00
గాత్రం నాగయ్య	0 00
అన్నం శ్రీరంగనాయకులు	0 50
కోటి కోటీశ్వరరావు నాయుడు	1 50
గ్రంధి కోటీశ్వరరావు	0 50
పూసపాటి ఆంజనేయులు	5 00
శ్రీ రాంపరదేశి	3 00
కొట్రా శేషయ్య	1 00
మొత్తం:	రు 889 00

ఎట్లు సానుభూతిగలవారు ఎక్కువగా కనబడడం లేదు.

గతసంవత్సరం అక్టోబరులో భారతదేశంపై చైనా భారీ ఎత్తున జరిపినదాడి, భారతదేశానికి శాశ్వతంగా పాఠాలు నేర్పింది. దాని ప్రభావం భారతదేశంపై గట్టిగావుంది. ఇంకా ఆ ప్రభావం వున్నది. ఈ దాడివలన భారతదేశ మౌలిక విధానాలు ఏవీ మారలేదు. కాని చైనాపట్ల భారతదేశ విధానంలో మాత్రం మార్పు వచ్చింది.

సైనిక సన్నద్ధతపై ఎక్కువ జాగ్రత్త వహించేలా చేసింది. ఈ దాడి జరగకముందు రక్షణపై ఇంత డబ్బు ఖర్చుపెట్టే విషయంగాని, ఇన్ని వస్తువులు చేయడాన్నిగురించిగాని ఆలోచించి వుండేవారమనాడు

పార్లమెంటు ప్రభుత్వాన్ని గుర్తించవలసిన ప్రతిపాదనలు ఏవైనా భారత ప్రభుత్వం ముందున్నాయా అన్న ప్రశ్నకు ప్రధానమంత్రి ఇలా సమాధాన మిచ్చారు.

"పార్లమెంటు ప్రభుత్వాన్ని, మనం గుర్తించడం పార్లమెంటును గుర్తించే సమస్య లేనేలేదు."

మైసూరు శాసన సభలో ఉద్రిక్తపరిస్థితి

బెంగుళూరు, అక్టోబరు 8

మైసూరు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం రెండవనాటి చర్చ సంవర



ధరలు, వేతనాలు, వుద్యోగ భద్రతా సమస్యలపై రాష్ట్ర వ్యాపితోద్యమం

మహావిజ్ఞాపనోద్యమానంతర కార్యక్రమంపై ఎ. పి. టి. యు. సి. సూచనలు

గుంతకల్ నూలుమిల్లులో ఐ.ఎన్.టి.యు.సి. నాయకుల విచ్ఛిన్న పాత్ర

తొలుత కొద్దిగా భ్రమపడినా ఆతర్వాతవారి నిజరూపం తెలుసుకొన్న కార్మికుల జాగ్రత

గుంతకల్లు నూలుమిల్లూ ఐ. యన్. టి. యు. సి. కార్మికులకు తీవ్ర వ్యయ సాధ్యాన్ని, సప్తాన్ని కలుగజేస్తూంది. ఐ. ఎన్. టి. యు. సి. గా రూపుదాల్చడానికి ముందు ఈ ఎనుమాన్ని నడుపుతున్న ముఖ్య గీతలో ఏ మిత కాగుగు అన్నట్టు అవకాశవాద పంథాలో అనేక పేర్లతో వ్యవహరించి ఏపేరు కా పేరున నాయకత్వాన్ని మార్చేది, ప్రతిసారీ కార్మికులు మేనేజిమెంటు పోరాడి కొర్కెలు సాధించుబడే సందర్భంలో మేనేజిమెంటును లొంగిపోలు ఆ కార్మిక ఉద్యమానికి తూట్లు పొడిచి 'ఇదిగోదీన్ని మేము సాధించాం' అని తప్పుడు ప్రతిపలంతో రాజీపడి దాన్ని కార్మికులపై రుద్దడానికి ప్రయత్నిస్తూ వచ్చారు మిల్లుచరిత్రను ఒకసారి సింహావలోకనం చేస్తే యీ ముఠా సిద్ధాంతా కార్మికులను బెదిరించి కొట్టడం, మేనేజిమెంటు మేమ చెప్పినట్లు వినుబందని తబ్బాకొట్టుకుంటూ కార్మికులపై దౌర్జన్యంచేసి తబ్బు వసూలుచేసి దుర్వినియోగం చేయడం పరిపాటి. ఎ పి టి. యు సి. నాయకత్వాన గల టెక్స్‌టైల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మొదటినుండి కార్మికులపై యీ ముఠాచేస్తున్న దౌర్జన్యాలకు విడుదు నిలబడి పోరాడ్డమే ఒక పనిగా వుంది.

ఐ. యన్. టి. యు. సి. దౌర్జన్యాలు

ఒక ప్రక్క వీరితో దెబ్బకు దెబ్బ కడ్డతతో పోరాడుతూ అదే సమయంలో కార్మికుల కోర్కెలపై మేనేజిమెంటుతో పోరాడవలసి వచ్చింది. ఒక సంవత్సరం క్రిందట వీరు విచ్చలవిడిగా కార్మికులపై దౌర్జన్యం జేశారు. మిల్లుమొత్తం పై వీరాధిపత్యం కలుగ జేశారు కమ్యూనిస్టుపార్టీ సభ్యులపై విరుచుకడ్డారు, కమ్యూనిస్టులను సభ్యులను కలవనిట్లు నలచి పారేస్తామ. అని వీరాలు ఎలుగుబూ వచ్చారు. దౌర్జన్యంతో మిల్లులో తమదే పైచేయి అనిపించుకోవాలని తంటాలు పడ్డారు. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సరియైన ఎత్తుగడలతో యీ దౌర్జన్యాన్ని ఎదిరించ ప్రారంభించారు. ఐ.యన్.టి.యు సి అనే కాంగ్రెస్ సంస్థకు అనుబంధమని, కాబట్టి తాలూకా, జిల్లా, రాష్ట్ర కాంగ్రెస్‌వారు సహాయపడాలని వాదిస్తూ, జిల్లా నాయకులతో కలసి నూలు మిల్లులో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కార్మికులను హింసిస్తూన్నారని, వక్రభాష్యంతో సమస్యను చిత్రించజూశారు. అయినా ఇనరల్ పిన్నిశలలో యిదే ముఠా కాంగ్రెస్ అధికార అభ్యర్థి శ్రీ పాపాసాహెబుకు వ్యతిరేకంగా శ్రీ పంజీపయ్యగారుకు సంబంధించిన తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థి వ్రస్తుతం హైద్రాబాద్‌లో కారకనేవ సమాశాలో పనిజేస్తున్న శ్రీ ఆర్‌కే కులుగానుకు ప్రచారంచేశారు నేది జిల్లాలోని అందరకు తెలిసిందే. కాబట్టే వీరిని కాంగ్రెస్‌వారు నిజంగా నమ్మలేదు. మొట్టమొదట పోషిల్ పార్టీని బలపరస్తూ వచ్చారు తరువాత జన సంఘం, ఆ తరువాత, తిరుగుబాటు కాంగ్రెస్ అభ్యర్థిని బలపరస్తూ స్వతంత్రులయ్యారు మిల్లా యిప్పుడు కాంగ్రెస్‌ను బలపరస్తామంటున్నారు. ఇన్ని రంగులు మార్చుతూ వచ్చారు కాబట్టే వీరిని కాంగ్రెస్‌వారు ఎవరూ నమ్మటం లేదు.

ఎప్పటికప్పుడు కార్మికులలో భ్రమలు కలుగజేస్తూ వుంటారు. మంత్రులు తమ జేబులోవున్నట్టు చెప్పుకొంటారు. అదేని కార్మికవర్గంలో చిచ్చురగిల్చి అక్కడ తన ఆటలు సాగకపోగా గుంతకల్లుకు వచ్చిన ఐ. ఎన్. టి. యు సి నాయకులు శ్రీ కె హనుమంతప్ప ప్రస్తుతం యీ రౌడీ ముఠాను ఐ ఎన్. టి. యు. సి. సంఘంపేరుతో వదిలిస్తున్నారు.

సమ్మె సందర్భంలో విచ్ఛిన్నవైఖరి

మిల్లుకు ప్రతి సంవత్సరం లక్షలు లక్షలు లాభాలు వస్తున్నాయి పౌరిపరిశ్రమలు గురించి తెలిసిన ప్రతివారికీ యీ లాభాలు గురించి సుబోధికం. దాదాపు రు 75 లక్షల లాభం సంపాదించి పెట్టారు కార్మికులు ఈ లాభాలు ప్రస్తావ్య కార్మికులు బోనస్, గ్రాట్యుటీ అప్రెంటీస్, ఎబ్‌స్టిబ్యూట్స్‌ను పరిశీలించటం చేయుట మొదలైన వాటిని తమ కోర్కెలుగా పెట్టారు. వీటినిసాధించుటకు రెండుసంవత్సరాలు ఐక్యంగానే శాంతియుత పద్ధతులలో పోరాడుతూ వచ్చాయి. (అప్పట్లో పై సంఘం ఆల్ ఇండియా నాయకత్వాన వున్నది) మేనేజిమెంటు కార్మికులు న్యాయమైన కోర్కెలను పెడచెవిని బెట్టింది. తుదకు కార్మికసంఘం సమ్మెనోటీసు యిచ్చింది. అయినా మేనేజిమెంటు కదలలేదు అఖరుకు సమ్మెజరిగింది. ఎ. సి టి. యు. సి. నాయకత్వాన గల సంఘం చొరవ, పట్టుదల క్రమశిక్షణవల్ల సమ్మె 8 రోజులు జరిగింది. కోర్కెలు ట్రిబ్యూనల్‌కు పంపబడ్డాయి. మరుసటిరోజే శ్రీ సుల్తానుగారి నాయకత్వానగల పై రౌడీముఠా ఎంప్లాయీస్ యూనియన్‌నాయకులు కార్మికులకు మోసం చేశారని,ట్రిబ్యూనల్ మోసమని. మాకు మంత్రులు తెలుసనీ. ప్రభుత్వంద్వారా యీ మేనేజిమెంటును లొంగదీసి కోర్కులు సాధిస్తామని కార్మికులలో ప్రచారం చేశారు.

అహంయక కార్మికుల్లో అప్పటికి వీరు చూపించిన మంత్రుల భ్రమలు ఎనిచేశాయి.

ట్రిబ్యూనల్ దగ్గర వ్యవహారం నడిపే బాధ్యత టెక్స్‌టైల్ ఎంప్లాయీస్‌యూనియన్‌పై బడింది హైదరాబాద్‌కు పోవుటకు మంత్రుతో మాట్లాడిరావడానికి కార్మికులలో ఏకీభావం డబ్బు వసూలు చేశారు. శ్రీ సుల్తాన్‌గారు హైదరాబాదుకు పోయిరావడం ఎవరైనా మంత్రులు గుంతకల్లు వస్తే వారి సంఘం అధ్వర్యాన సభలు ఏర్పాటుచేయించి మంత్రులతో మాట్లాడించడంకంటే భ్రమలు గొలిపించే సనులు చేస్తూ వచ్చారు. అదే సమయంలో కార్మికులపై దౌర్జన్యంచేస్తూ భీకావహం కలిగిస్తూ వస్తున్నారు ఇంతలో ఇనరల్ పిన్నికలు వచ్చాయి. శ్రీ సుల్తాన్‌గారు కాంగ్రెస్‌వాదిగా వుంటూనే టిక్కెట్టు రాకపోయ్యే సరికి స్వతంత్రంగా పోటీ చేశారు. కమ్యూనిష్టు అభ్యర్థిగా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, మిల్లు టెక్స్‌టైల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు అయిన శ్రీ వి. కె. ఆదినారాయణగారు నిలబడ్డారు, అభ్యర్థులు పది కొందరున్నా ప్రధానంగా శ్రీ సుల్తాన్, శ్రీ ఆదినారాయణరెడ్డి రెడ్డిగారల మధ్య తీవ్రమైన పోటీ జరిగింది శ్రీ సుల్తాన్ అప్పట్లో భారతసేవక

శ్రీ వి. బసప్ప

ఉపాధ్యక్షులు, గుంతకల్లు టెక్స్‌టైల్ ఎంప్లాయీస్ యూనియన్

కమాక్ రాయసీమ కాళ కన్నేనరు, ఆఫీసు గుంతకల్లులో వుంది ఆపెరికన్ పాల దమ్మాలు బియ్యం పీరికి వస్తూండేవి. వీటి ప్రాంకతతో మంచినీళ్ళ ప్రాయంగా డబ్బు అర్చుబెట్టారు. ఏమైతేనేం కమ్యూనిష్టు అభ్యర్థి చేతిలో పోరు పరాజయం పొందారు. అప్పటి నుండి వీరి ప్రభులు గొలిపించే మాటుకు మిల్లు కార్మికులలో విలువలేకుండా పోయింది ట్రిబ్యూనల్ దగ్గర వ్యవహారాన్ని మాత్రం ఎంప్లాయీస్ యూనియన్ నరుపుతూ వచ్చింది.

కార్మికుల విశ్వాసపాత్రమైన ఎంప్లాయీస్ యూనియన్

వీరి దౌర్జన్యాన్ని విరిస్తూ మొక్కవోని ధైర్యంతో, ఆత్మనిశ్చయంతో కార్మికులు తమ కోర్కెల సాధనకు మేనేజిమెంటుతో ఎంప్లాయీస్ యూనియన్ నాయకత్వం పోరాడుతూ వచ్చింది కడకు ఐ ఎన్. టి. యుసి దౌర్జన్యాలు వళించియోయాయి. శ్రీ వి. కె ఆదినారాయణరెడ్డి అధ్యక్షులుగాను, మన్నివల్ కౌన్సిలర్,కార్మికనాయకులు శ్రీ యం గోవిందులు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీయుతులు బి. టి పక్కిరప్ప జి. వీరన్న, వి ఐనప్ప ఏ వీరాంజనేయులు టి. రంగారావు, కె అల్లయ్య, కె డి ఓబుళేసు, కె సి పీయ్యా, యం. నారాయణస్వామి మొదలైనవారితో ఎంప్లాయీస్ యూనియన్ బలీయమైన నాయకత్వాన్ని ఎన్నుకొనింది. ఐ.ఎన్ టి యుసి వారి దర్శనపలితంగా యిటీఎకెలవారు అనేక రైటింగు కేసులలోను, ఒక కాపీ మీను కేసులోను యిబుక్కున్నారు.

ఇది యిలావుండగా ట్రిబ్యూనల్‌లో వున్న కార్మికుల కోర్కెలపై యూనియన్ నాయకులు సమర్పించిన వాదనలు కార్మికులకు అత్యంత అనుకూలంగాను, మేనేజిమెంటుకు యుంకాటంలో ఎక్కవేసినదిగాకూడావున్నాయి యూనియన్ తరపున హాజరుపుతున్న ప్లీడరు సహకారము వల్లనూ ఎ. పి. టి యు సి నాయకులు శ్రీ సత్యనారాయణరెడ్డి సంహకారంవల్లను ట్రిబ్యూనల్లో కార్మికులకుతనుకూలవాతావరణం ఏర్పడింది. జడ్జి తీర్పు కార్మికులకు అనుకూలమవుతుందేమో నని మేనేజిమెంటు భయపడ్డారు ట్రిబ్యునల్‌కు అవహేళన చేసి. దాంతో మొట్టమొదటగా ఏ మాత్రమూ ఎంబంధంలేని కమాక్ రాయసీమ కాళ కన్నేనరు, ఆఫీసు గుంతకల్లులో వుంది అమెరికన్ పాల దమ్మాలు బియ్యం పీరికి వస్తూండేవి. వీటి ప్రాంకతతో మంచినీళ్ళ ప్రాయంగా డబ్బు అర్చుబెట్టారు. ఏమైతేనేం కమ్యూనిష్టు అభ్యర్థి చేతిలో పోరు పరాజయం పొందారు. అప్పటి నుండి వీరి ప్రభులు గొలిపించే మాటుకు మిల్లు కార్మికులలో విలువలేకుండా పోయింది ట్రిబ్యూనల్ దగ్గర వ్యవహారాన్ని మాత్రం ఎంప్లాయీస్ యూనియన్ నరుపుతూ వచ్చింది.

నెలబోనస్ తీర్మానానికి కార్మికుల నిరాకరణ

అత్యధిక సంఖ్యాక కార్మికులు యీ నెలబోనసునువ్యతిరేకిస్తూ బ్యాండ్లీను తగిలించుకొని, విడివిడిగాస్వదస్తూరితో దరఖాస్తులు ఎంపారు.

ఆ తరువాత గతనెల 22 వ తేదీ జరిగిన ట్రిబ్యూనల్‌కుందు మేనేజిమెంటుతో ఐ ఎన్ టి. యు. సి లాలూచీపడి లాభాలుపని వీరే మిల్లూడారు. గుంతకల్లులో ఐ. ఎన్. టి యు సి. ప్రధాన సంఘ కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ తెల్లకాగితంపై అబద్ధాలు చెప్పి కొంతమందితో సంతకాలు తీసుకొని దానిపై మేము నెబోనసునకు అంగీకరిస్తామని అన్నది వ్రాసుకొనిపోయి. ట్రిబ్యూనల్‌కు సమర్పించాం యూనియన్‌నాయకులు దీనికి వ్యతిరేకంగా సంతకాలుచేసియిచ్చిన కార్మికుల అర్జీపారాలు సమర్పించాం వీరి ఆటలు సాగకపోగా వాం మేనేజరుతో కృత్రిమమైన అగ్రిమెంటును చేసుకున్నారు. మొత్తం 49 వేల రూపాయలు కార్మికులకు యిచ్చుటకు మేనేజరు అంగీకరించినట్లు వారు చెప్పారు ఎత్తిరుచోనాడా ప్రకటించారు ఇదే నిజమైతే అంగీకరించుకుమని యూ ఎన్ నాయకులు అనగా మేనేజరు నేను అనిదంగా అంటే దన్నారు దీంతో వారికి మోసేజరుకు వాగ్వివాదం జరిగింది

మరుసటిరోజు ట్రిబ్యూనల్ తీర్పు వీరైనా కానీ, ప్రస్తుతానికి నెబోనసు యిచ్చుటకు అవకాశం కుదుచేయులనిసిదిగా మేనేజిమెంటు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులను కోరింది, ఏ పి టి యు సి నాయకులు సంహా మేరకు చీనిని దసరాకు ఒప్పాదాచేయుటకు ఎంప్లాయీస్ యూనియన్ ఆమోదించింది ఈ నెల 17 వ ట్రిబ్యునల్ వాయిదా వుంది.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్ తదనుబంధ సంఘాలు రాష్ట్రమంతటా మహావిజ్ఞాపన యాత్ర పుర్వమాన్ని జయప్రదంచేశాయి మనిసంఘాలోని సభ్యులు కార్మికులు సంతరాల వుద్యమంలోనూ సభల్లోను, ప్రదర్శనల్లోను మహోత్సాహంతో పాల్గొన్నారు రాష్ట్రమంతటా ఒక్కొక్క రోజు వేతనం నిరాటంక కార్యక్రమాన్ని అమలు జరిపారు విచ్ఛిన్నకారులు, యీ మహోద్యమానికివ్యతిరేకంగా ఎంతగట్టిప్రచారం చేసినా కార్మికులు యీ వుద్యమాన్ని పెద్ద ఎత్తున సమర్థించారు. దానిని విజయవంతం చేశారు

మన యీ వుద్యమానికి ఆధారంగావున్న కోర్కెలు వాస్తవమైనవి, నిర్దిష్టమైనవి. వాటిపై రూపొందిన కార్యక్రమం మన కార్మికుల సాధారణ చైతన్య స్థాయిని. వుద్యమ సంసిద్ధతను అనుగుణంగావున్నదనీ. కార్మికులు పెద్దగా సమీకరించబడ్డారు. భారతదేశ మంతటా యీ మహావిజ్ఞాపన పత్రంపైన ఒకకోటికి హెచ్చుగా సంతకాలు సేకరించబడ్డవి. ఢిల్లీనగరానికి మహాయాత్ర సాగింది ఈ సంబంధమంతా, ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించింది కార్మికవర్గం ప్రభావంగా యింతో పుత్తేజంపొందింది

ఈ మహోద్యమానికి వెనువెంటనే కొన్ని విజయాలు చేకూరాయి నిర్బంధ పౌడుపు పథకం నవరింపబడింది. బంగారం కంట్రోలు వుత్తుత్తుగా కూడా కొన్ని మార్పులొచ్చాయి.

ఇకముందు మనం ఎన్నుల తగ్గింపుకోసం ముఖ్యంగా చెక్కెర, టీ. కాఫీ, సిమెంటు, దుస్తులు, పొగాకు, అగ్గిపెట్టెలు, కాగితాలు మొదలైన సాధారణ వాడకపు వస్తువులపై విధించుతున్న ఎత్తైన సుంకాలకు వ్యతిరేకంగా, తిరిగి రెట్టింపు ఉత్సాహంతో కార్యక్రమాన్ని చేపట్టవలసి వుంది ఇలాంటి నిర్దిష్టమైన కోర్కెలకోసం ప్రజాసీకం తప్పకుండా కార్యాచరణకు దిగవలదు.

బ్యాంకులు, నూనె ఎగుమతుల విదేశీ వ్యాపారాల జాతీయకరణ, రాజులకు మహారాజులకు ఇస్తున్న రాజభరణాలను, జమీందార్ల కీచేసినవారికోరారు చెల్లింపును, బాయిదా వేయడం మొదలైన విషయాలను మనం ప్రచారం చేశాం. ఇవి వీరాల ప్రజాసీకం ఆమోదాన్ని పొందినవి, దేశరక్షణకు, దేశ పునర్నిర్మాణ అవసరాలకు తమరుల సేకరించుకునేటందుకు వీటిని ప్రత్యామ్నాయ మార్గాలుగా ఆమోదిస్తున్నారు. పరిపాలనా వ్యవస్థలో గూడుకట్టుకున్న అవినీతిని, దుబారాను మనం బట్టబయలు చేశాం. ఇదీ ప్రజల ఆమోదం పొందింది. ఈ సమస్యలన్నింటి ఆధారంగానే తక్షణ కర్తవ్యలకోసం ప్రభుత్వాన్ని ఒప్పించే టందుకు మనమిక విస్తృత ప్రజావుద్యమాన్ని నిర్మాణం చేయబూనుకోవాలి.

మన రాష్ట్రంలో రైతాంగమూ, వ్యవసాయ కార్మికులూ, అనవసభూమి కన్న విధింపుకు వ్యతిరేకంగా ఆందోళనచేస్తూ వచ్చారు బంజరు, బంచరాయి భూముల సంపకం, ఎస్టేటు సమస్యపై కూడా వారు ఆందోళన నిర్వహించారు. ముందు కార్యక్రమం కోసం వారు ఎన్నాళ్లు చేస్తున్నారు.

వేతనాల హెచ్చింపు సమస్యపై కార్మికోద్యమం కేంద్రీకరించాల్సివుంది. నిజవేతనాల భద్రత అంటే. డబ్బురూపంలో లభించే ఆదాయం యొక్క కొనగోలు శక్తిమీద పడిపోకుండా నిలబెట్టుకొనేటందుకు జరిపే కృషి యిందులో అంతర్భాగమే అందుకే మనం 15 వ త్రైపాక్షిక కార్మిక మహాసభ నిర్ణయించిన మేరకైనా జీవితావసరాలను తీర్చేపాటి వేతనం చెల్లింపబడాలని ఆందోళనం చేస్తున్నాం; జీవన వ్యయ సూచికలు ప్రకటించాలని కోరుతున్నాం. ధరల పెరుగుదలకు అనుగుణంగా అలవెన్సు చెల్లించాలనీ, నిజవేతనాలు కుదించబడకుండా, జీవనవ్యయ సూచిక పెరుగుదలతో ముడిపెట్టి అధికధరల అలవెన్సు ఎప్పటికి అమలు జరగాలని, డిమాండు చేస్తున్నాం ఉద్యోగ భద్రతకల్పించాలనీ, ప్రతిసంవత్సరం బోనసు లివ్వాలని కోరుతున్నాం.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వుద్యోగులు, బ్యాంకులు, యిన్సూరెన్సు పరిశ్రమల్లోని పనివారూ, పుష్పాధ్యయులు యితర మధ్యతరగతి వుద్యోగులంతా జీవితావసర వస్తువులధరలు తగ్గించాలని. అలవెన్సును హెచ్చించాలనీ, ఆందోళనచేస్తున్నారు.

ప్రజల తక్షణసౌకర్యాలకు సంబంధించిన యీ ఆందోళనను, వుద్యమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళవలసిన బాధ్యత, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుపై నున్నది.

జీవితోపసర వస్తువుల ధరల తగ్గింపు

ధరల పెరుగుదలను ఆరికట్టు బూనుకుంటామనీ, ధరల నిర్ణీకరణను అలుకు జరుపుతామనీ కేంద్రం త్రైపాక్షిక మహాసభతో వాగ్దానం చేసింది.

ఐన ధరలు నానాటికి పెరిగిపోతూనేవున్నవి. అందుకని జాతీయాభివృద్ధి సమితి సూచించినవిధంగా ఆహారధాన్యాల ఖర్తకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని మనం కోరుతాం. ఈ నిదాన ఆధారంగా వీరాలప్రజానీకాన్ని మనం సమీకరింపవచ్చు.

మూడు బందలకు పైగా కార్మికులున్న ఫ్యాక్టరీలో కార్మిక సంఘాలు స్వయంగా వినిమయ సహకార సంఘాలనేర్పాటు చేసుకోలేని తీపున, యజమానులు స్వయంగానే చౌక ధాన్యపు దుకాణా లేర్పాటు చేయాలని త్రైపాక్షిక మహాసభ తీర్మానించింది. ఈ సమస్యపై గూడా కేంద్ర కార్మిక సంస్థలన్నీ ఆందోళన ప్రారంభిస్తున్నవి.

వినిమయ దారుల సహకార సంఘాలేర్పడినా, చౌక ధాన్యపు దుకాణాలనేర్పాటుచేసినా, ఆహార ధాన్యాల పర్తకాన్ని ప్రభుత్వం స్వయంగా చేపట్టనంత వరకూ, యివన్నీ వ్యవహారపేజ పనులైన వర్తనులపైనా నిలువరుల దయాదాక్షిణ్యాలపైనా ఆధారపడక తీరదు ఆ విధంగా ప్రమోదన కరమైన యీ చర్యలు పుపయోగం లేకుండా పోతుంది. ధరల తగ్గించే టందుకు వాటిస్థాయిని నిర్ణయించేటందుకు ప్రభుత్వమే యీ వర్తకాన్ని స్వయంగాచేపట్టి తీరాలి అన్నదే వినిమయ దారుల సహకార సంఘాలు, చౌకధాన్యం దుకాణాలు చిల్లర వర్తకానికి తోడ్పడగలవు.

వేతనాల హెచ్చింపు

కనీస వేతనాల కమిటీలు నిర్ణయించిన వేతనాల రేట్లను, కేంద్రరాష్ట్ర వ్యవస్థకొనిమిత్తంలేకుండా పునర్నిర్ణయించాలని మనం కోరాలి.

కేంద్రదల మంది లేదా అంతకు హెచ్చు సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్న సంస్థలన్నింటినీ కనీస వేతనాల చట్టపు షెడ్యూలులో చేర్చాలి.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను పునర్నిర్ణయించడం, వాటిని అమలు జరపడంతో పాటు, కనీస వేతనాల చట్టంలోని వివిధ నిబంధనలను అమలు జరిపించేటందుకు తగిన యంత్రాంగాన్ని రూపొందించాలి

చక్కెర, సిమెంటు, తాళ్ళు, వేతనాల బోర్డుల సిఫార్సులను తిరిగి పరిశీలించాలి

జాట్‌పరిశ్రమ వేతనాలబోర్డు బొగ్గుపరిశ్రమ ట్రిబ్యునల్ సిఫార్సులను ప్రకటించాలి. వాటిని అమలు జరపాలి, ఇంజనీరింగ్ పరిశ్రమకు వేతనసంఘం యేర్పాటు చేయాలి.

అక్రమంగా పని భారాల పెంపకాన్ని నిలిపివేయాలి. పని భారాల ప్రమాణాలు నిర్ణయించిన చోట్ల, ఆ ప్రమాణాలకు తగిన వేతనాలు అమలు జరపాలి.

అధిక ధరల అలవెన్సు మొత్తాన్ని జీవనవ్యయ సూచికలతో జత పర్చాలని త్రైపాక్షిక సమావేశం ఆమోదించిన దృష్ట్యా కార్మిక సంఘాలన్నీ యీ సమస్యను తక్షణం తీసుకోవాలి. తక్షణతో అమలు జరగకపోతే వేతనాల హెచ్చింపు జరిగినా, కార్మికుల నిజ వేతనాల విలువ పడిపోవడం తప్పదు.

జీవనవ్యయసూచికల తయారీ

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర అధికారయంత్రాలు తయారుచేస్తున్న జీవనవ్యయ సూచికలు, బాస్తవంగా ధరల పెరుగుదలను ప్రతిబింబించటం లేదు.

జీవనవ్యయ సూచికలను సరైన ధరల పట్టికల ఆధారంగానే తయారుచేయాలనీ, యీ లెక్కలు సరిగాలేవని కార్మిక సంఘాలు నవాలుచేసిన సందర్భాల్లో, వాటిని అధికారులు కార్మిక సంఘాల కలిసి సంయుక్తంగా పరిశీలించాలనిగూడా త్రైపాక్షిక సమావేశం నిర్ణయించింది.

అధిక ధరల అలవెన్సును, జీవనవ్యయ సూచికలతో జతచేయాలనిచేసే ఆందోళనతో బాటే యీ పట్టికలు సక్రమంగానూ, ధరల పెరుగుదలను వాస్తవంగా ప్రతిబింబించేట్లు చూడటం కార్మికసంఘాల బాధ్యత.

ఉద్యోగ భద్రత

రేషనబైజేషన్ పథకాలు అమలు సందర్భంగా, ప్రణాళికా వ్యయాల్లో కోతపేర, కల్గినవాటిని పెద్ద పరిశ్రమలనీ, 5 లక్షలపైగా 25 లక్షలలోపున్నవి వాటిని మధ్య రకమనీ, 5 లక్షల రూపాయలు లోపున్నవాటిని చిన్న పరిశ్రమలనీ వర్గీకరించారు ఈ సర్వేలో స్థిర పెట్టుబడితోబాటు, పనివారి సంఖ్యను, మొత్తం పుత్పత్తి క్రమంలో అదనంగా చేర్చిన విలువ లను తెలియజేశారు.

	లెక్కలు సేకరించిన ఫ్యాక్టరీల సంఖ్య	స్థిర పెట్టుబడి (రు లక్షలలో)	పనివారి సంఖ్య	ఉత్పత్తి (ఫ్యాక్టరీవద్ద విలువ) (రు లక్షల్లో)	సరుకు ఉత్పత్తి క్రమంలో చేర్చిన అదనపు విలువ (రు లక్షలలో).
1 పెద్దపరిశ్రమలు	858	10 39,96-99	14,74,933	18 37,32-57	5,60,57-48
2 మధ్యరకం ..	1,560	1,76,10-10	6,69,577	2 45 12-51	1,92,1-71
3 చిన్నరకం ..	5 421	72,32-65	6,69,379	5,18,27-44	1 10,68-78

మొత్తం పెట్టుబడులు సంబంధించిన సమగ్ర సహకారం లభించటం లేనందున ఆర్థిక పెట్టుబడి ఎంతవుందో తేల్చడం, తన్నారా అనుపు మీపరేటును నిర్ణయించడం పాధ్యపడటంలేదు

అయినా పై పట్టికను చూస్తే, కార్మికుల క్రమశక్తి దోపిడీక్రమం నానాటికీ తీవ్రతర మౌతున్నదని స్థూలంగా బోధపడుతుంది

పై మూడు తరగతుల పరిశ్రమల్లోనూ తలసరి (ఒక్కొక్క కార్మికుడికి) పెట్టుబడి యీ క్రింది విధంగా వుంది.

పెద్ద పరిశ్రమలు	రు 7,051 4
మధ్యరకం	రు 2,654 9
చిన్నరకం	రు 1 087 1

ఈ లెక్కలనుబట్టి పెద్ద పరిశ్రమలో తలసరి పెట్టుబడి, మధ్యరకం వాటికంటె మూడు రెట్లు, చిన్నరకం వాటికంటె 7 రెట్లు హెచ్చుగా వుందని బోధపడుతున్నది. అంటే ఈఎరిశ్రమల్లో యంత్రాలవాడుక యేనిష్పత్తిలో వుందో కూడా తెలియస్తూంది.

తరగతుల వారీగా ఎరిశ్రమలలో తలసరి సరుకుల పుత్పత్తి యీ క్రింది విధంగా వుంది.

పెద్ద పరిశ్రమలు	రు 12,457.8
మధ్యరకం	రు. 11,228.9
చిన్నతరహా	రు. 7,736 8

అంటే పెద్ద పరిశ్రమలలో తలసరి పుత్పత్తి చిన్న పరిశ్రమం కంటె యింమ మిందుగా కెట్టింపు. మధ్యరకం పరిశ్రమలలో కంటే కొద్దిపాటి మాత్రమే హెచ్చుగా వుంది

పెద్ద తరహా పరిశ్రమల్లో కార్మికునికి తలసరి రు 38,009 2 చొప్పున; మధ్యతరగతి వాటిలో రు 2,744 6 చొప్పున; చిన్న పరిశ్రమల్లో రు 1,652 3 చొప్పున సరుకుల పుత్పత్తి క్రమంలో అదనపు విలువ చేర్చబడుతూవుంది.

పరిశ్రమలలోని మూలధనంతో పోల్చి చూచినప్పుడు, పుత్పత్తి క్రమంలో చేరే అదనపు విలువ పెద్ద పరిశ్రమలో స్థిరపెట్టుబడికి 50 శాతం. మధ్యతరహా పరిశ్రమల్లో అంతకంటె కొద్ది హెచ్చుగాను, చిన్న పరిశ్రమల్లో స్థిర పెట్టుబడికంటె 50 శాతం అధికంగానూ వుంది.

ఈ మొత్తం వివరాలనుబట్టి తేలే సారాంశం యిది:

చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలలో సరుకు పుత్పత్తిక్రమంలో తలసరి కార్మికునికి పుత్పత్తికి అధికంగా చేరుకున్న మొత్తమూ, తలసరి పుత్పత్తి చాలా హెచ్చుగా వుంది. దానితోబాటే వీటిలో స్థిరపెట్టుబడి అభివృద్ధి గూడా చాలా వేగంగావుంది

పెద్దపరిశ్రమల్లో యంత్రాలవాడుక హెచ్చు అయితే, యీ తరగతికి చెందిన తొళ్ళి, రబ్బరు, మృత్పు ఎరుకులు, సిమెంటు, వార్నీషులు ధాన్యపు మిల్లులు మొదలైన వాటిలో తలసరి స్థిర పెట్టుబడి పెరుగుతున్నప్పటికి అ నిష్పత్తితో కార్మికుల సంఖ్య పెరగడంలేదు అంటే అస్థిర పెట్టుబడి (కార్మికుల వేతనాలు) కంటే, యంత్రాలు, కవనాలు, ముడిసరుకులు యింధనాలపై పెట్టేస్థిర పెట్టుబడి అధికంగా వుంది

ఆటోమేటిక్ యంత్రాల యేర్పాటు, రేషనైజేషన్ మొదలైన ఎత్తుకోల అమలు ఫలితంగా కార్మికుల సంఖ్యపైన ఎరిశ్రమల వ్యవస్థపైనా దాని ప్రభావం కల్గిస్తూ వుంటుంది.

ఎటి. యు. రిక్వెస్టునుండి

మాస్కో ఒప్పందాన్ని సమర్థించినందుకు

ప్రపంచ కార్మికసంఘ కార్యదర్శిపై చైనా కార్మిక సమాఖ్య అక్కసు

విదేశ మారకం కొరత పాటుతో, ప్రభుత్వం ప్రయోగాలు రంగాలలోని పరిశ్రమలన్నింటిలోనూ రిస్ట్రెంచిమెంటు విధానం భారాంగా కొనసాగుతూ వుంది.

అందుకు ప్రతిగా మనం వుద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండు చేయాలి

ఈ విషయంపై రాజకీయస్థాయిలో ప్రచారం చేస్తూ, పెట్టుబడిదారీ ప్రణాళికా విధానంపై విమర్శచేయాలి రాజకీయప్రచారంతోబాటే మన ప్రత్యామ్నాయప్రతిపాదనలు ప్రజలముందుంచాలి

* వివిధ పరిశ్రమల్లోని వర్కుఛార్జ్‌డ్ పనివారిని శాశ్వతంచేయాలనీ, వారికి కార్మిక శాసనాలన్నింటినీ వర్తింపజేయాలని మనం ఆందోళనచేయాలి

* యన్. జి ఓ. లకు, పుపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వర్తించే అధిక ధరల అలవెన్సు రేట్లను హెచ్చించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండు చేయాలి.

* పనివారందరికీ, లాభ నష్టాలతో నిమిత్తంలేకుండా కనీసంగా ఒక మాసం వేతనం బోనసు చెల్లించాలని డిమాండు చేయాలి.

ముందు కార్యక్రమం

మనం ప్రతిపాదిస్తున్న యీ కార్యక్రమం ద్వారా విశాలమైన ప్రజా సమీకరణ చేయవచ్చు. ఈ ఉద్యమాన్ని నిరంతరంగా కొనసాగించడంద్వారా శ్రామిక ప్రజల మధ్య పరస్పర సహకారానికి ఆటంగా నిస్తున్న రాజకీయ విభేదాలను తొలగించవచ్చు.

ఈ వుద్యమాన్నంతటినీ రాష్ట్రవ్యాపితంగా ప్రత్యక్ష కార్యాచరణకు దారితీసే విధంగా కొనసాగించాలి. వివిధ ప్రాంతాలలో వుద్యమ స్థాయి, స్థానిక పరిస్థితి సానుకూలతబట్టి యీ కార్యాచరణలో కొంత తేడా వుండవచ్చు.

మన యీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారంచేసేటందుకు స్థానికంగా యూనియన్ జనరల్‌బాడీ సమావేశాలు, ప్రాంతీయ సమావేశాలు, ప్రదర్శనలు, సాయంత్రపు ప్రతిబోటా యితర కార్మిక సంఘాలవారిని కూడా కలుపుకుంటూ యేర్పాటు జేయాలి. స్థానికంగా జరిగే యీ కార్యక్రమమంతా రాష్ట్రవ్యాపిత కార్మిక సదస్సుకు సన్నాహం జరిపే దృష్టికో అమలు చేయాలి.

ఈ విధంగా నిర్మాణయుతమైన కృషిని సాగిస్తే మన సంస్

రేడియో

శుక్రవారం, అక్టోబరు 11
శక 1885 అశ్వయుజ 19

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం 6-35 ప్రసారపరిశోధనలు; 6-40 అం. వా. 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా. 7-15 గాంధీమార్గము. 7-30 వాసుదేవాచార్య శిష్యులు. 8-00 అం. వా. 8-15 దేశభక్తి గీతాలు 8-30 వయోలిన్ 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 భారతదేశం-వైవాహికం. 12-20 లలితసంగీతం. 12-30 కార్మికులకు 1-00 వనితావాణి. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం వా 6-15 నేటి విశేషం. 6-20 గ్రామస్థులకు. 7-00 తె వా: 7-15 గ్రామస్థులకు. 7-30 జయభేరి (రూపకం). 7-45 సంగీత కచేరీ 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం వా. 9-15 ఇండియా అండ్ ది ద్రాగన్. 9 25 సంస్థలహారి. 9-30 ధర్మాత్ములు (నాటిక) రచన: బందా కనకలింగేశ్వరరావు. 9.45 వయోలిన్ 10-30 అం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6.30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ. 6-40 అం వా: 6-45 భక్తిరంజని కమలాచందకం. 6-55 ఖురాన్-ఇ-షరీఫ్. 7-00 తె వా: 7-15 గాంధిమార్గము. 7-30 నాదస్వరం: 7.45 హసన్ మహమూద్. 8 00 అం. వా: 8-15 బృందగానం: 8-30 వయోలిన్. 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 మాధ్యమిక పాఠశాలలకు(ఉర్దూ). 12.30 కార్మికులకు. 1-00 వనితావాణి. 1-40 హిం వా: 1-50 తె వా: 2 00 హై. ఎ. వలె. 2-10 ఉ. వా: 2-20 హై. ఎ. వలె. 2.30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6.05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం. 6-20 మరాటీ శ్రోతలకు: 7-00 తె. వా: 7-15 గాంధీఎఫ్ (ఉర్దూ) 7-30 రూపకం: 7-45 కర్ణాటక సంగీత కచేరీ. 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం వా. 9-15 ఉ వా. 9-30 నాటిక. 9-45 హసన్ మహమూద్. 10-00 జయశ్రీ. 10-30 అం. వా. 10-35 సమాప్తి-జనగణమన.

హైదరాబాద్ - బి

కడప

202 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

822.6 మీ (830 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉదయం 6.30 హై. ఎ. వలె: 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె. 9.00 సమాప్తి;

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11.40 హై. ఎ. వలె. 12.10 వాద్యకదంబం: 12.30 హై. ఎ. వలె 2-00 వయోలిన్. 2.30 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం - 6-00 హై. ఎ. వలె. 6.20 గ్రామస్థులకు: 7.00 తె. వా. 7-15 గ్రామస్థులకు. 7-30 రూపకం. 7-45 కర్ణాటక సంగీత కచేరీ. 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్. 9.25 పరామ సంగీతం. 9-30 నాటిక. 10-30 అం. వా. 10-35 సమాప్తి. జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 అం. వా. 6-45 మంగళ గానం. 7-00 తె వా: 7-15 సంగీతపంజరి. 7-30 నాదస్వరం: 8.00 అం.వా. 8-15 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం - 12.00 కార్మికులకు (తమిళము), 12-30 సమాప్తి.

1.00 మాదర్ నిగస్సి (స్త్రీలకు). 1-30 అం వా. 1-40 గీతమంజరి. 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం వా. 6-05 ప్రాంతీయ శ్రోతలకు. 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 ఎమ్. బాలముర హ్మణ్యం. 7-00 తె. వా. 7-15 సంగీతమాల. 7-30 జయభేరి (రూపకం). 7-45 మధురమణి అయ్యర్ కర్ణాటక సంగీత కచేరీ. 8.55 ప్రస్తుతాంశం. 9-00 అం వా. 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9 30 అన్నమాచార్య సంగీతం. 9.40 పాశ్చాత్యసంగీతం. 10-30 అం. వా. 10.35 సమాప్తి - జనగణమన.

సభలు-సమావేశాలు

తూర్పు గోదావరిజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సమావేశం ఈ నెల 17 వ తేదీ 3 గం. నుండి రాజమండ్రిలో జరుగుతుంది. కార్యవర్గం 18 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి ప్రారంభమై 20 వ తేదీ సాయంత్రంవరకు జరుగుతుంది.

అతివృష్టి, అనావృష్టులవల్ల ఖమ్మం జిల్లాలో పంటలకు తీవ్రనష్టం: తక్కావీ వసూళ్లకై అధికారుల ఒత్తిడి

ఖమ్మం, అక్టోబరు 8

ఈ సంవత్సరం అతివృష్టి, అనావృష్టుల కారణంగా ఖమ్మంజిల్లాలోని పైరా, పాలేరు, కేటుంట్లి, సింగిభూపాలెం ప్రాజెక్టుల క్రింద నూ, జిల్లాలోని చిన్న చెరువులు, కుంటల క్రింద నూ వున్న వరిపొలాలకు విపరీతంగా తెగుళ్ళు ఆవరించి, అధ్వంతటులుకూడ పండే అవకాశం లేకుండా పోయింది.

పాలేరు, కేటుంట్లి, సింగభూపాలెం ప్రాజెక్టులకు తరువాంతో నీరురాక పూర్తుగా ఆర్యంగా పూర్తుడు జరిగింది ఒక్క పైరా ప్రాజెక్టుకు సకాలానికి నీరు వచ్చినప్పటికీ, మొదట్లో అతివృష్టి కారణంగాను, తరవాత అనావృష్టి కారణం గాను పైర్లు చాలా దెబ్బతిన్నవి.

మొత్తం ప్రాజెక్టుల క్రింద వరిపొలాలకు ఎఱతిమ్మి, చల్లతెగులు, దుంపతెగులు ముప్పుగు తాడ్రాలు ఆవరించి, సగటున ఎకరాకు 5 బస్తాల పంట గూడ ఎండుతుందనే ఆశ కన్పించుటచేత ఈ ప్రాజెక్టులక్రింది రైతాంగం ఆందిన చోట్లా అప్పులుచేసి, మొదట్లోనే పొలాలకు బుం అందించారు. కొంతమంది పేదరైతులు మందువచ్చే పంటను అమ్మేశారు జిల్లాలకు తెగనమ్మిం. మరికొందరు కాడి క్రింద ఎకువులను సహితం అమ్ముకుని చేలకు బలం పెట్టుకున్నారు. మందువచ్చే పంట అప్పులకు సరిపోయేంతో లేదో అని ఆందోళన చెందుతున్న రైతాంగానికి ప్రస్తుతం చేతిలో నయాపైసా లేక ఇంటిలో గిద్దెడు గింజలు లేక నానా అగచాట్లు గురిలవుతున్నారు.

ఇక జిల్లాలోని చిన్న చెరువులు, కుంటల క్రింద వున్న వరి పైర్లు వర్షాభావంవలన మలమూ మాడిపోతున్నవి. కొన్ని చెరువులో ఎకువులు త్రాగడానికి గూడా నీరు లేకుండా పోయింది అన్వారావుపేట, వేంసూరు, కల్లూరు, పాల్వంచ, కొత్తగూడెం, ఎట్టుపాలెం మున్నగు ప్రాంతాలలో 10 వేల ఎకరాలలోని ఆకాశవాయలు పూర్తిగా నాశన మయ్యాయి మొత్తం మీద జిల్లాలో వరిసంట అర్ధపంటగూడ ఎండుతుందనే ఆశపోయింది.

జిల్లాలోని ప్రధాన పంటలలో ఒకటైన తొగ్గపంటగూడా అస్తమిస్తుగానే వుంది. కొంత ప్రాంతములో అతివృష్టి కారణంగాగూ, మరి కొంత ప్రాంతములో అనావృష్టి కారణంగానూ పత్తి, పుత్తర కాత్రెలలో పడవలసిన తొగ్గపైట హస్తకాత్రె వెళ్ళుకున్నప్పటికి ఇంతవరకు సరిగా ఎదలేదు. జిల్లాలో ప్రధానమైన ఈ రెండు పంటలు పాడైపోవడంతో రైతాంగం తీవ్రాందోళన చెందుతున్నది.

ఈ స్థితిలో తక్కావీ వసూళ్ళకు ప్రభుత్వం పూనుకుని, ఇప్పటికప్పుడే డిమాండు నోటీసులు జారీచేసి, జప్తులకై రెవెన్యూ అధికారులు ఆయత్తమగుచున్నారు. ఈ తక్కావీ రుణాల వసూళ్ళను వాయిదా వేయవలసిందిగా కోరుకూ, జిల్లాకలక్టరు వద్దకు కమ్యూనిస్టు నాయకులు ఇటీవల రాయబారం వెళ్ళారు.

రైతాంగం పరిస్థితే ఇలా వుండగా వ్యవసాయ కూలీల స్థితి మరీ దుర్భరంగా తయారైంది. వీరికి చేసుకొనుటకు పనులు దొరక్క ఎస్టులలో అలమటిస్తున్నారు. ఆహారధాన్యాల ధరలు చుక్కలంటు లున్నవి. తొగ్గపల బస్తా ఖరీదు రు. 40 దాటిపోయింది ధాన్యం బస్తా రు. 32 - లకు దొరుకుట దుర్లభంగావుంది

ప్రమాదం వెంటనే పరిస్థితులన్నీ ఎరిగీలించి తక్కావీ బాకీల వసూళ్ళను వాయిదావేస్తూ, పూర్తిగా పంటలు పోయిన ప్రాంతాలకు తక్షణ రెమిషన్ ప్రకటిస్తూ ప్రతి రెండువేలు జనాభాగల గ్రామాలలో చౌకధాన్యం డిపోలు తెరవాలని, స్వవసాయ కూలీలకు ఎసులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుసంఘ కమ్యూనిస్టు నాయకుల రాయబారవర్గానికి కలెక్టర్ యిచ్చినజవాబు ఏమాత్రం హర్షింపదగినిదిగా లేదు ఎందుకంటే వారు ఈ సంవత్సరం తక్కావీ బకాయిలు మధిర, బోనకల్లు, ఎర్రుపాలెం ప్రాంతాలలో పూర్తిగా నిలుపుదల చెస్తామని, మిగతా ప్రాంతాలలో రైతులను తరగతులగా విభజించి విక్కువ బాకీలున్నవారి వద్ద వసూలుచేయుటకు ఏర్పాటుచేస్తామని రాయబారవర్గానికి వాగ్దానం చేసినట్లు తెలిసింది. ఇది ఎరిజయన విధానం గాదు ఎందుకంటే దాదాపు ఖమ్మం జిల్లాలో ఎక్కువ ప్రాంతాలలో రైతాంగ పరిస్థితి ఒక్కతీరుగానేవుంది. ప్రాకృతికైన, వైరా, పాలేరుమొదలైన ప్రాంతాల్లోమెట్టపైట్లు తక్కువవరిసింటమాత్రమింది ఆవరిసంటకూడా యీ సతవత్సరం పూర్తిసంటఖంగే అవకాశం లేదు. మొక్కకుపోయిన్నూ, బొట్టుపెడుగుటకు పైన వర్షంలేనందున పొట్టకొస్సగ్గిల్ల తగినపంట నిప్పదు. ఏ కొద్ది పలితం చిక్కినా వాటికిపెట్టిం పెట్టుబడి వూడదు

కాబట్టి క్రిందివర్గాలను కలెక్టర్ తీసుకొనవలసియుంది జిల్లాలో తక్కావీ అప్పులు ఎన్నుంటేనీ విజయవాడ చేయాలి. జిల్లాలోని ప్రాంతాలైన, బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం లను కరువుప్రాంతాలుగా ప్రకటించి కట్టల రిమిషన్‌తోపాటు యితర ప్రభుత్వ అప్పులను కూడా నిలుపుదలచేయాలి భాస్యంరులు పెరగకుండాకట్టుబిట్టంచేసి నిల్వధాన్యం పుప్పు వారి నుంచి నాగుంటం రైతులకు గాని చేక ఎసిమైన ధరకుగాని దొరకునట్లు చూడాలి ప్రతి ఎంపాయతికి ఒక చౌక డిపో పెట్టించాలి (వి వి)

కరీంనగరం జిల్లాకు కమ్యూనిస్టు సమావేశం

కరీంనగరం, అక్టోబరు 5

కరీంనగరం జిల్లాకు కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం కరీంనగరంలో మొన్న జరిగింది సమావేశానికి శ్రీ వెంకటయ్యగారు అధ్యక్షతవహించారు జిల్లా సమితి కార్యదర్శి శ్రీ వి హెచ్. వెంకటరామారావుగారు జాతీయ పరిస్థితులపై వివరించారు.

తర్వాత శ్రీ దొక్కా రావుగారు నిర్మాణ సమస్యలపై తమ విలేకిక విస్తారు శ్రీ పెద్దింటి కొమురయ్యగారు కార్యవర్గిగా 13 మందితో జిల్లాకు కమ్యూనిస్టు కమిటీ ఎన్నుకోబడింది.

గండిరామారం ప్రాజెక్టుకై డిమాండు

వరంగల్లు అక్టోబరు 7

వరంగల్లుజిల్లా ఘనపురం నియోజకవర్గసమస్యయిన శ్రీ ఎస్. పి. మోహనరావు గండిరామారం ప్రాజెక్టును వెంటనే నిర్మించి ఘనపురం ప్రాంత భూములకు నీటి కరువు తీర్చాలని విజ్ఞప్తిచేస్తూ ఇలా వ్రాస్తున్నారు.

వరంగల్‌తాలూకా ఘనపూర్ నియోజకవర్గంలో యీ సంవత్సరం వర్షాలు కురువక బావటంవల్లనూ వస్తున్న, మేలుసంగబెట్టినప్పటి ఆకి వరి పొలాలు ఎండిపోతున్నవి దాంస్వల్పమైన నీరున్నచోట పైర్లను గొట్టపు బోగాలు తగిలాయి మొత్తంమీద పరిస్థితులు చాల ఆందోళనకరంగా వున్నాయి

ఇది మిర్యాలంగా మెట్ట ప్రాంతం. చాలా ఎత్తైన ప్రదేశం. పెద్దనిటి వంటిలో లేవు భవిష్యత్తులో ఎల్లువైనా యిదే పరిస్థితిని ఎదుర్కొనాల్సి వస్తుంది కావున యిప్పుడ చాలకాలం నుండి వాగ్దాన భూమిలో వున్నటువంటి గండి రామారం ప్రాజెక్టును తక్షణమే నిర్మించటానికి ప్రభుత్వం పూనుకొని శాశ్వత పరిష్కారం చేయాల్సిందిగా కోరుచున్నాను.

దీనితోపాటుగా ఆ ప్రాంతాల్లో కరెంటు (విద్యుచ్ఛక్తి) సప్లయికి మొట్టి ప్రాధాన్యత యిచ్చి ఆ ప్రాంతం రైతాంగాన్ని ఆదుకోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆ ప్రాంతంలో తక్కావీ బకాయిల వసూళ్ళు ఆపటానికి, శిస్తు హామీలు యివ్వటానికి, రైతులకు ఇతోధికంగా ఆర్థిక సహాయం చేయటానికి తక్షణమే పూనుకోవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

గన్నవరం ప్రాంతంలో పశువుల వధ
దొంగతనంగా పశువుల అపహరణ

గన్నవరం, అక్టోబరు 8

కృష్ణాజిల్లా గన్నవరం ప్రాంతములో కేసరిపల్లి, అజ్జంపూడి, బుద్దవరం, దావాజిగూడెం. అల్లాపురం. ఆవుటపల్లి, అక్కూరు, తెంపల్లి, ముద్దులగూడెం. బాలంద్రగూడెం. పర్లపాలెం మొదలైన గ్రామాలలో రాత్రిళ్ల దొంగతనముగా పశువులను తోలుకొనిపోవు చర్యలకై చంపుటవున ప్రజలు చాల భయపడుచున్నారు. రాత్రిళ్ల ప్రజలు దళాలుగా ఏర్పడి కావలా కాయుచున్నప్పటికి దొంగలు పశువులను దంపుట జరుగుచునేయున్నది

ప్రభుత్వము వెంటనే పోలీసులను రాత్రిళ్ల గ్రామాలకు పంపించి ప్రజలకు సహాయము చేయవలసినదిగా రైతులు కోరుచున్నారు.

చేనేత నాయకుడు శ్రీ బండ్ల గరటయ్య సంతాపసభ

వేటపాలెం, అక్టోబరు 7

గుంటూరుజిల్లా వేటపాలెంలో సెప్టెంబరు 13 న జరిగిన ఒక సంఘర్షణవలన దుర్మరణం చెందిన శ్రీ బండ్ల గరటయ్యగారి సంతాపసభ అక్టోబరు 2 న సాయంత్రం స్థానిక ఓపెన్ థియేటరులో శ్రీ ఎజ్జాశాస్త్రిరావుగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ బండ్ల గరటయ్యగారు 1942 లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించి. వేటపాలెంలో చాలమంది కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులను తయారు చేశారు చేనేత ఉద్యమంలో రాష్ట్ర సంఘ నాయకుడుగా నున్నారు. ముఖ్యంగా వేటపాలెం వీవర్సుకో-ఆపరేటివ్ సొసైటీ అభివృద్ధికి అనేక విధముల కృషిచేశారు

శ్రీ గరటయ్యగారికి, వారి కుటుంబానికి తీవ్రసంతాపం తెలియ జేయగా శ్రీయుతులు జాగా బత్తిని చెంచయ్య, బాణాల ఆంకయ్య, ఇండాలు దుర్వారావు, పి హెచ్. శివరామయ్యదొరలు, ఉమ్మిటి పోలియ్యగార్లు ఉపన్యసించారు.

శ్రీ గరటయ్య స్మారకనిధి ఏర్పరచి వారి వారిని వెళ్ళగొట్టారు ప్రస్తుతంమంగళ్.యం జి యం. హోస్పిటల్లో కంతక్టరు మునిసిపల్ హుస్సేన్ చికిత్సపొందుతున్నారు

ఈ పరుగులతర్వాత, ఆర్ టి సి. వారిలో ఆందోళన కలిగింది. ప్రభుత్వం వెంటనే రౌడీలపై గట్టిచర్యలు తీసుకోకపోతే, కార్మికులు కదిలచర్యలకు దిగవల్సి ఉంటుందని హెచ్చరిస్తూ ఉన్నారు. భావతగల్గిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులపై జరుగుతున్న యీ చర్యలను అరికట్టకపోగా వాటిని ప్రోత్సహించడం. చాలా విచారకరం కాబట్టి ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఆర్ టి సి ఉద్యోగులకు అండగానిల్చి యీ రౌడీచర్యలను అణచివేయాలని కోరుచున్నాను.

ఆర్. టి. సి. పనివారిపై జరుగుతున్న దౌర్జన్యాలు
ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలని పనివారిసంఘ ప్రధాన కార్యదర్శి ప్రకటన

వరంగల్లు, అక్టోబరు 4

ఆర్. టి సి. వర్కర్లపై జరుగుతున్న రౌడీచర్యలను, నిరసిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంజయ్య ఈ క్రింది విధంగా వ్రాస్తున్నారు

వరంగల్ జిల్లాలో ఇటీవల కండక్టర్లు, డ్రైవర్లపై దౌష్ట్యచర్యలు తీవ్రమయ్యాయి. 22-9-63 న ముల్లంబల్లిపద్ద బస్సు ఆగ్రహంగా లిపిన జగన్ అనికర్దుపు డ్రైవరుమీద్దాడు, 2-10 63 న జనగామలో కూడ యీవిధంగానే జరిగింది. ఈలాంటి ఘటనలు, చిన్నవో, పెద్దవో జరుగుతూనే వున్నాయి. అంటు వంటి ఎట్టాంటో, ఇవియీచర్యలుహెచ్చుపీటినిఅనివంతంలో పోలీస్ అధికార్లు ఏమి చర్యలు తీసుకోలేదు. ఈ రౌడీలకు జిల్లా కాంగ్రెస్‌లోని ఏదో ఒక మతాను సంబంధాలు వుండటంచేత కాంగ్రెస్‌లోని ఎమ్యులు,ఏదర్యంతి కోతంగా అధికార్లకు ఆజ్ఞలుగుబులున్నారు. ఈ నెల 2వ తేదీన జనగామ స్టేషన్ సైట్‌పోస్టు బస్సులో ఉన్న కండక్టర్ మునిసిపల్ హుస్సేన్,డ్రైవర్ టి. సత్యమ్గార్లను జనగాం యూత్‌కాంగ్రెస్ ప్రెసిడెంటు వి ఛాంపర్‌రెడ్డి నాయకత్వాన కొంతమంది రౌడీలు వచ్చి దెబ్బలుకొట్టారు ఈ విషయంపోలీసులకు తెల్పారు పోస్టిలకు వెళ్ళితే రౌడీప్రార్ తీవ్రంగా దెబ్బలుతగిలాయని అభిప్రాయం తెల్పారు. కాని రెండో రోజున ఏమి కుతంత్రం జరిగిందో. జనగాం డాక్టర్ యం. ఆర్. చెట్టియార్, వీరు ఏమీ దెబ్బలుతగలలేదంటూ అని పైగా ఉన్మాదవాది

ఈ బస్సులకు ఢిల్లీ యాత్రికులమంగు మేము చందా రూపములో జరిమానాకొంటాము.

ఇట్లు,
కథిం కృష్ణారావు, ఢిల్లీయాత్రలోవాళ్లున్న చిత్తూరుజిల్లా ప్రతినిధి పదనపల్లె.

కొత్తపలసలో రైళ్ళ నిలుపుదలను రద్దుచేయకూడదు

అయ్యా,

కొత్తపల్స అభివృద్ధిచెందుతున్న పారిశ్రామికపట్టణం ఇది వ్యాపార కూడలికూడా. పిఠాపురమన్నానికి 15 మైళ్ళలోను, విజయనగరానికి 18 మైళ్ళలోను కలకత్తా - మద్రాసు రైల్వే మార్గంలో వున్నది ఇదివరకుండి డి. ఎం. కె. రైల్వే ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమములు త్వరితగతిని జరుగుచున్నవి. కలకత్తా-మద్రాసు మెయిల్ ఇప్పుడు నిముషమైన ఆపుటా చేయాలముంది దూర ప్రయాణీకులు ఆటు విజయనగరమో - ఇటు విశాఖపట్నమో వెళ్ళవలసివచ్చేది. గుడ్డిలో మెల్లగా తటస్థ ప్రవేశపెట్టిన కలకత్తా - మద్రాసు మద్రాసు - కలకత్తా ఎక్స్‌ప్రెస్‌కు కొత్తపల్స రైలు నిముదుస్టేషనుగా పేర్కొనుటచే కొంత ఉపశమం కలిగినది.

ఈ అక్టోబరు 1 వ తేదీనుండి ఈ ఎక్స్‌ప్రెస్సు కూడా ఇక్కడ ఆగకుండగ దర్శనమైనే కొనసాగుతున్నట్లు, ఆతిథ్యసహనీయమైన వారి ద్వారా తెలియుచున్నది ఆగ్నేయ రైల్వేవారి ఈ చర్య ఈ ప్రాంతీయుల్ని కలవరపరచేదిగా వుంది. ప్రజలలో ఈ వార్త పెద్దఅలజడినే కలిగించింది. అప్పుడే - యస్. కోట తాలూకా యువజన కాంగ్రెసు ఈ రైల్వే అధికారుల చర్యలకు నిరసన సూచకంగా పెద్ద ఎత్తున నత్యాగ్రహం నలుపుటకు సన్నాహం జరుపుతున్నారు. కాబట్టి తక్షణమే రైల్వేవారు ప్రజా మోదను మన్నించి కొత్త పలసలలో కలకత్తా-మద్రాసు- మద్రాసు-కలకత్తా ఎక్స్‌ప్రెస్ హాల్టును రద్దుపరచవలదని కోరుతున్నాను.

వి రామచంద్రరావు. కార్యదర్శి.
యస్. కోటా తాలూకా యువజన కాంగ్రెస్ కొత్తపలస.

మహావిజ్ఞాపనయాత్రా చిత్రం

అయ్యా,

"మహావిజ్ఞాపన యాత్ర" వార్తా చిత్రాన్ని ఎవరో కొందరు కాంగ్రెస్ పార్టీవారు ఆపివేసారని ప్రభుత్వము నిలిపివేయడం చాల అన్యాయం లక్షలాది ప్రజలు అన్ని రాష్ట్రాల నుండి అనేక సాధకబాధలకు ఓర్చి భారత రాజధాని ఢిల్లీచేరి 13-9-63 వ తేదీన ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 8 గంటల వరకు ఆహార పానీయములు లేకుండా సాగించిన శాంతియుత ప్రదర్శనా చిత్రమును, నిషేధించడం చాల అన్యాయమైన పద్ధతి ఇకనేను మనవిచేయుచుంది. భారత కమ్యూనిస్టుపార్టీకి అన్ని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలకు, ఢిల్లీ యాత్రావార్తాచిత్రాన్ని విడుదల చేయుండడానికి అన్ని ప్రయత్నములు చేయవలసిని కోరుచున్నాను. అన్ని ప్రయత్నములు విఫలమైతే హైకోర్టు సుప్రీం కోర్టువరకు పోవడానికి కూడా ప్రయత్నం చేయండి

కుటుంబానికి యిచ్చునటుల తీర్మానించారు.

ప్రదేశ్ చేనేత సంఘం జోహార్లు

వేటపాలెంలో మృతిచెందిన చేనేత సంఘ నాయకుడు శ్రీ బండ్ల గరటయ్య మృతికి విచారిస్తూ, వారికి తన జోహార్లు అర్పిస్తూ విజయవాడనుండి ఆంధ్రప్రదేశ్ చేనేతసంఘం ఒక సంతాప ప్రకటనను జేసింది. వారి కుటుంబానికి తన సానుభూతిని తెలిపింది

హైవేస్ పనివారి సమ్మె పరిష్కారానికి అధికారులతో చర్చలు

హైద్రాబాద్, అక్టోబరు 4

హైవేస్ పనివారి సమ్మె విషయమై నిన్న పార్లమెంటు సభ్యులు శ్రీ కె ఎల్. నరసింహం, శ్రీ పి. లక్ష్మీదాసు (ఆంధ్రప్రదేశ్ హైవేస్ పనివారి సంఘ ఉపాధ్యక్షులు) గార్లు, ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎనివారిసంఘ కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావుగారూ ఆంధ్రప్రభుత్వ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ టి. యస్. కపూర్‌ను కలుసుకొని మాట్లాడారు.

8వ తేదీన చీఫ్ ఇంజనీరుతో సమావేశం ఏర్పాటు చేయడానికి శ్రీ కపూర్ వాగ్దానం చేశారు.

ఈ నాటికి సమ్మె ప్రారంభమై 25 రోజులయింది ఇంకా సాగుతూంది.

కోదాడు వ్యవసాయ కార్మిక సదస్సు

కోదాడు, అక్టోబరు 5

ఈ నెల 3వ తేదీన కోదాడు బ్లాకు వ్యవసాయ కార్మిక సంఘం సదస్సు శ్రీ బూర గోపాలంగారి అధ్యక్షతన నారాయణపురంలో జరిగింది సదస్సులో వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చ జరిపి సంఘ నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం తీసుకున్నారు. అధిక నాగులను అరికట్టాలని పేద ప్రజలు చేయుచున్న బంజరాయి హక్కులకు పట్టాలు యివ్వాలని కోరుతూ ఆందోళన సాగించ తీర్మానించబడినది.

ఈ సంవత్సరం వర్షాలు లేక దాదాపు అన్ని పంటలు దెబ్బతిని పోయినవి. అందువలన ఈ సంవత్సరం శిస్తు రద్దుచేయాలనికోరుతూ తీర్మానం ఆమోదించారు

రాత్రికి జరిగింగంగుట జరిగింది సభలో జిల్లాకమ్యూనిస్టు నాయకుడు శ్రీ దొడ్డాసరయ్య, ఎంకరి ఒబ్బీసరయ్య, డి నారాయణరావు, బూరు గోపాలంగారులు మాట్లాడినారు

తెలగమాంబ చెరువు ప్రాజెక్టుకు ప్రారంభం

గుంటూరు, అక్టోబరు 5

ఈనెల 8వ తేదీ గుంటూరు ఎమ్మెల్యేగారి పల్లవారు గ్రామంలోని తెలగమాంబ చెరువు ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కాపు వెంగళరెడ్డి అధ్యక్షత వహించారు.

లస్కర్‌ల జీత భత్యాలు

అయ్యా,

ఆంధ్రదేశంలో ఇరిగేషన్ వర్క్సుకాన్డిక్ట్ ఎస్టాబ్లిషుమెంటు ఆర్డినెన్సు 1946 లో (ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో) ఏర్పడింది. లస్కరుల జీతాలకై అప్పటినుండి ఆందోళన జరుగుతున్నది కాని వారి జీతాలు, బేసిక్ కరువుభత్యం కలిసి 20 × 22 రు 42 మాత్రమే. ఈ రోజుల్లో పప్పు చుక్కలంటే ధరలతో జరుగుచుగుంటటుందాకి ఈ జీతం చాలదనే విషయం నిర్వివాదం కరోరం వ్యాపకు యిచ్చే రు62లు జీతంకూడ నీకికియ్యటం. ఒక్కొక్క లస్కరుకు 3 నుండి 7 మైళ్ళవరకు డ్రాంచి డెట్టా కెనాల్ చూడాల్సివుంటుంది 24 గంటలు నిద్రగాలుపుకునేవుండే డెట్టా మీద వుండేవారికి ఎన్ని అడ్డుకూడ యివ్వడు 5 సంవత్సరముల కొకసారి బదిలీ చేయాలని జి. వో. లో వున్నది. కాని పై అధికారులు కనీస యిష్టం వచ్చినట్లు అక్రమంగా బదిలీలు చేస్తుంటారు. సినియారిటీని బట్టి లస్కరుకు ఎమ్యోగ ప్రమోషన్ కాకుండా తమ యిష్టం వచ్చినట్లుగా అక్రమ ప్రమోషన్లు చెస్తుంటారు రిటైరు అయినవారికి, అలాగ మరణం చెందినవారికి జీతంలో మినహాయించి సి పి యస్ వెంటనే ఇవ్వడం రిటైరు అయిన తమవాళ్ళ అయినవారు సంవత్సరములకు కూడ యివ్వని వాడున్నారు అంటే సంవత్సరములుకుండి యింక్రిమెంట్లు యివ్వడంలేదు

రాష్ట్ర ఎంతో కనీసం కోర్కెలమీద అనేకసార్లు రాయబారం వెళ్ళాము కాని ఎలిత లేదు.

ఇరిగేషన్‌శాఖవారు వెంటనే మా జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఈ క్రింది కోర్కెలను నెరవేర్చాలి.

తెలంగాణా లస్కరులతో పాటు ఆంధ్ర లస్కరులకు జీతాలు పెంచాలి చేదా వ్యాసులకు ఇచ్చే రు 62 లు జీతం ఇవ్వాలి బేసిక్ అలవెన్సు పెంచాలి. ఇంక్రిమెంట్లు ఎరిగా ఇవ్వాలి. సీనియారిటీప్రకారం లస్కరు ఉద్యోగాలు ప్రమోషన్ చెయ్యాలి అక్రమ బ్రాన్సులను చేయగూడదు రిటైరు అయినవారికి, అకాల మరణం చెందిన వారికి ఇవ్వవలసిన సి పి ఎఫ్ ఇవ్వాలి డెట్టా పీరియోడ్సు వారికి యివ్వాలి అడ్జెయిన్వాలి. ఇట్లు
వి. సుబ్బయ్య, కాజ

ఉపాధ్యాయ వృత్తిశిక్షణ పొందే విద్యార్థుల స్టైపెండు

అయ్యా,

ఉపాధ్యాయ వృత్తి శిక్షణ పొందే విద్యార్థులకు సెకండరీ గ్రేడు ట్రైనింగులో చేరిన వారికి రూ 35 లును, హయ్యర్ గ్రేడు ట్రైనింగులో చేరిన వారికి రూ 30 లును ప్రతి నెలా స్టయిపెండు వస్తున్నది. ప్రభుత్వం ప్రతి నెలకును రోను 40 మందిని మాత్రం స్టయిపెండులోను 10 మందిని నాన్ స్టయిపెండులోను చేర్చుకొనుచున్నారు. గతసంవత్సరం దేశములో అత్యవసర ఎదిస్థితి ఏర్పడింది. తత్ఫలితంగా విద్యాప్రమాణాలు కోతపడింది అందువలన శిక్షణ పొందే విద్యార్థులకు 40 మందికి బదులు 35 మందికే స్టయిపెండు యిచ్చునట్లును, 15 మందిని నాన్ స్టయిపెండుకోసం చేర్చుకోవలసిన సంత్సరం ప్రముఖ్యం ఆదేశించింది

కేంద్రప్రభుత్వం విద్యాశాఖలో మాత్రం కోత కోయరాదని నిర్ణయించింది ఇందు కను గుణంగా రాష్ట్రప్రభుత్వం బడ్జెట్ సెషనులో జరిగిన మంత్రిమండలి సమావేశంలో విద్యాబడ్జెటు కోటాయింపులో కోత వుండదని నిర్ణయించినట్లు పత్రికలలో ప్రకటింపబడింది కాని తగ్గించిన 5 మందికి స్టయిపెండును పూర్తి యిచ్చినట్లు పుత్తర్వులు మాత్రం రాలేదు

అట్లు ఉత్తర్వు లిచ్చినను 10 మందికి మాత్రం స్టయిపెండు రాదు. ప్రస్తుతం దాదాపు ట్రయినింగ్ స్కూళ్ళన్నీ బేసిక్ స్కూళ్ళుగా మార్చింది ప్రభుత్వం. బేసిక్‌ట్రైనింగ్ స్కూళ్ళలోని విద్యార్థులంతా స్కూళ్ళహాస్టళ్ళలోనేవుండితీరాలి. నాన్ స్టయిపెండు వారైనను తమ స్వంతయింటికికూడ

కాశ్మీరు సమస్యపై మధ్యవర్తిత్వం అసంభవమని నెహ్రూ

న్యూఢిల్లీ, అక్టోబరు 8

పాకిస్తాన్ - చైనాలు ఒకదానితో ఒకటి అతి సన్నిహితంగా చేరి ఉన్నంతవరకు కాశ్మీర్ సమస్యపై పలవంతమైన మధ్యవర్తిత్వ ప్రతిపాదన ఏదీ సాధ్యంకాదని ప్రధాని నెహ్రూ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

భారత - పాకిస్తాన్ల మధ్య నిర్బంధ సంధి చేయవలసిందని భారతదేశం చేసిన ప్రతిపాదన ఇప్పటికీ యథా తథంగానే ఉందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

జైల్లో ఉన్న షేక్ అబ్దుల్లా పట్ల భారత ప్రభుత్వం తన వైఖరిని పునఃపరిశీలించుతుందా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు.

షేక్ అబ్దుల్లా డిటెన్షన్ సమస్యతోసహా గతంలోని తన చర్యలన్నింటినీ పునః పరిశీలించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది.

షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని 50 మంది పార్లమెంటు సభ్యులు వ్రాసిన లేఖపై ఇంతవరకు ఎట్టి నిర్ణయం తీసుకోలేదు.

ప్రశ్న: కామరాజ్ ఎత్తకంక్రింద రాజీనామా యిచ్చిన బక్షి గులామ్ మహమ్మద్ స్థానంలో కాశ్మీర్ ప్రధానిగా ఎవరు నియమింపబడతారు?

శ్రీ నెహ్రూ: నాకు తెలిసినంతవరకు శ్రీ జి. ఎమ్. సాదిక్‌ను తనస్థానంలో నియమించాలని శ్రీ బక్షి అనుకుంటున్నారు తప్పితే అబ్దుల్ రషీద్‌ను మాత్రంకాదు. అయితే పరిణామాలు ఏవిధంగా ఉంటాయో నాకు తెలియదు.

జమ్ము కాశ్మీర్ జాతీయ మహాసభ భారత జాతీయ మహాసభ అంతర్భాగంకాదు. అందుచేత కాంగ్రెసు అధిష్ఠానవర్గం తన ఉద్దేశ్యాలకు అనుగుణ్యంగా అక్కడ మార్పులు రావాలని కోరవలసిన సమస్యలేదు.

ప్రశ్న: సదర్-ఇ-రియాసత్ హోదా ప్రధాని హోదాలను గవర్నర్, ముఖ్యమంత్రులుగా మార్చివేయాలని బక్షి గులామ్ ఇటీవల ప్రకటించారు. దీనివిషయమై మీ అభిప్రాయం ఏమిటి?

సమాధానం దీనిగురించి నాతో ఈమధ్య బక్షి చర్చించలేదు అయితే చాలకాలంక్రితం తమవద్ద యాన్నివర్చించాము. ఈపేర్లకుకంతప్రాధాన్యం ఉన్నప్పటికీ ఇవి హోదాల పేర్లు మాత్రమే. అయితే భారత రాజ్యాంగ చట్టంలో కాశ్మీర్‌కు యిచ్చిన ప్రత్యేక హోదా ఇప్పటికుకూడా కొనసాగుతుంది. కాని దాని అర్థంకి ఏమీలేదు. అందువలన కొన్ని ప్రయోజనాలున్నాయి.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం ప్రతిపాదనలను పునరుద్ధరిస్తారా అని ఒక పాకిస్తాన్ విలేకరి అడిగారు.

శ్రీనెహ్రూ. పాకిస్తాన్, చైనాల మధ్య స్నేహ ఇప్పటివలెనే సాగినంతవరకు మధ్యవర్తిత్వ ప్రతిపాదనలు పలవంతమయ్యే అవకాశంలేదని నా అభిప్రాయం.

కాంగ్రెస్ అధ్యక్షుడు

ప్రశ్న: కాంగ్రెస్ అధ్యక్షుడుగా యెవరు ఉంటే బాగుంటుందని మీ ఉద్దేశ్యం?

సమాధానం: అత్యుత్తమమైన వారినే నేను ప్రతిపాదిస్తున్నాను. (నవ్వు)

ప్రశ్న: వారెవరు?

సమాధానం: అది సమిష్టిగా నిర్ణయించవలసిన విషయం.

కాశ్మీర్ ప్రధాని ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి గులాం మొహమ్మద్ ఊరోజు ఉదయం యిక్కడకు వచ్చారు. ఆయన యీ రోజు మధ్యాహ్నమే ప్రధాని నెహ్రూను కలుసుకోవలసివుంది.

'ఆర్థిక రంగానికికూడా ప్రజాస్వామ్యం విస్తరించాలి'

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సభలో కృష్ణమీనన్

జయపూర్, అక్టోబరు 8

ప్రజాస్వామ్యం అనేది రాజకీయ రంగం నుండి ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలకుకూడా విస్తరించాలని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు.

విస్సు యిక్కడ జరిగిన అఖిలభారత పోస్టల్, టెలిగ్రాఫ్ పరిపాలక కార్యాలయ ఉద్యోగుల 7వ మహాసభలో మాట్లాడుతూ, భారతదేశంలో ప్రజాస్వామిక సోషలిజాన్ని నిర్మించటం అందరి కర్తవ్యం అని అన్నారు బక్కత పేదిదె ఏ జాతి మనదేదని ఆయన వివరించారు.

ద. వియత్‌నాంలో వందమంది బౌద్ధ సన్యాసుల విడుదల

సైగాన్, అక్టోబరు 8

లావోస్ ఉత్తర ప్రాంతంలోనున్న హనాయిలోని 100 మంది బౌద్ధ సన్యాసులను, సామాన్యులను విడుదలచేస్తూ దక్షిణవియట్‌నాం ప్రభుత్వం నేడు ప్రకటించింది

పోర్టలోక్రింద వీరు గతంలో అరెస్టు చేయబడ్డారు.

పర్గాల తాలూకాలో దుండగుల ఘాతుకం

మంగళ్లు, అక్టోబరు 5

ఈ నెల రెండవతేది, తెల్లవారుఝామున పర్గాల బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు సి. చాందయ్య ఐండీ అధ్యక్షుడు గ్రామం నుంచి తిరిగి వస్తుండగా రేగొండ గ్రామంవద్దగల 30 మంది దుండగులు కర్రలతో గొంగట్లు కప్పుకొని, దారికాచి, ఆకస్మాత్తుగా బండిమీద ఎక్కాడు చాందయ్య తప్పుకొని పోరుతుండగా ఎట్టుకొని కాళ్లు చెట్టు కీళ్లు తొలగతీసి, చెయ్యి విరుగకొట్టి పారైనారు.

పర్గాల తాలూకాలో 4-5 నెలల నుంచి, అనాదకతత్తులు విచ్చలవిడిగా వీరవిహారం చేస్తున్నారు. దాదా దొంగిలనాలు జరుగుతున్నవి, ఈ మధ్యనే పై దుండగులు బస్సు కండక్టరును కొట్టినట్టు విశాలాంధ్రలో వార్త కూడ వచ్చినది పోలీసులు కేసు రికార్డు చేశారు శ్రీ చాందయ్యను వరంగల్ గాంధీ హాస్పటల్‌లో నేనాను. ప్రమాద పరిస్థితిలో వున్నారు.

విదేశీయాత్రికులకు సారా పర్మిట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

మన దేశాన్ని చూడవచ్చే విదేశీ విశోద యాత్రికులకు మద్యపు పర్మిట్లను జారీచేసే అధికారం ఆయా దేశాలలో వారికి "వీసా" (ప్రవేశ అనుమతి ఎత్రాలు) నిచ్చే మన కార్యాలయాలకే అప్పగించే నూతనపద్ధతి, యీ సంవత్సరం నవంబర్ మాసారంభం నుండి అమల్లోనికి తేవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

బొంబాయి, మద్రాసు, కలకత్తాలలోని ప్రాంతీయ టూరిస్టు కార్యాలయాలు అధికారులు గూడా యీ పర్మిట్లు యిస్తారు.

ఆర్. కె. నెహ్రూతో బెనడిక్టోవ్ సంభాషణలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

భారత దేశంలోని సోవియట్ రాయబారి బి ఎ బెనడిక్టోవ్ నేడు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూను ఆయన కార్యాలయంలో కలుసుకొని సంభాషణలు జరిపారు.

దుమేనియా రాయబార హోరాటియుబన్‌తో కూడా తనేళ ఆర్. కె. నెహ్రూను కలుసుకున్నారు.

ద. రొడీషియాలో బ్రిటన్ కుట్రకు ఐరాస ప్రతిఘటన

భద్రతాసంఘంలో ఆసియా ఆఫ్రికా దేశాల విజయం

ఐ రా స, అక్టోబరు 7

దక్షిణ రొడీషియాలో ప్రస్తుతం బ్రిటిష్ ప్రభుత్వ ఆధీనంలోవున్న సాయుధ బలాలను, విమానదళాలను అక్కడి శ్వేతజాత్యహంకార ప్రభుత్వానికి అప్పగించ వలదని, ఐ రా స భద్రతామండలి ఆదివారం నేడు తీర్మానాన్ని ఆమోదించింది

ఉత్తర, దక్షిణ రొడీషియాలూ, న్యాసాల్యాండ్ కలిసివున్న ప్రస్తుత మధ్యఆఫ్రికా సమాఖ్య డిసెంబరు 31వ తేదీతో రద్దయి పోవుంది. దక్షిణ రొడీషియా శ్వేతజాత్యహంకారుల పెత్తనం కింద ఉన్న ఈ సమాఖ్య నుండి విడిపోడానికి న్యాసాల్యాండ్, ఉత్తర రొడీషియా ఇదివరకే నిర్ణయించుకున్నాయి, బ్రిటిష్ ప్రభుత్వం అందుకు అంగీకరించక తప్పలేదు అయితే, దక్షిణ రొడీషియాలో పాలనాధికారం శ్వేతజాత్యహంకారులు చేతుల్లోనే అట్టిపెట్టి దానికి స్వాధీనమైనకాలాలను ఇవ్వడమే కాకుండా, అక్కడి సాయుధ బలాలనుకూడా దానికి అప్పగించాలనేది బ్రిటిష్ ప్రభుత్వ వాంఛగం.

దీనిని వ్యతిరేకిస్తూ భద్రతాసంఘంలో గత మాసం, అధిక సంఖ్యాకులు బలపరిచిన తీర్మానాన్ని బ్రిటన్ వీటో చేసింది.

అదే తీర్మానాన్ని 24 ఆసియాఆఫ్రికాదేశాల ప్రతినిధులు దర్శకర్తృత్వ ఉపసంఘం సమావేశంలో ప్రతిపాదించారు 85 దేశాలు దానికి అనుకూలంగా ఓటు చేశాయి. పోర్చుగల్లు, దక్షిణాఫ్రికా ప్రతినిధు లిద్దరు మాత్రమే వ్యతిరేకంగా ఓటు చేశారు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, కెనడా, బెల్జియమ్, ఆస్ట్రియా, డెన్మార్క్, ఇటలీ, జపాన్, హాలెండ్, టర్కీ దేశాల ప్రతినిధులు ఓటింగులో పాల్గొనలేదు

దక్షిణ రొడీషియా ప్రభుత్వానికి సాయుధ బలాలను అప్పగించకూడదని బ్రిటన్‌ని కోరడమే కాకుండా, అక్కడి "ప్రజలకు పూర్తిగా ప్రాతినిధ్యంవహించే ప్రభుత్వం" ఏర్పడేంతవరకు, ప్రస్తుత మున్న పరిస్థితిలో దానికి సార్వభౌమాధికారాలను ఇవ్వ కూడదని కూడా, ఈ తీర్మానం బ్రిటన్‌ని కోరుతుంది.

ఇప్పటికీ, దక్షిణ రొడీషియా అంతరంగిక విషయాలనీ, వీటిలో జోక్యం చేసుకునే అధికారం ఐరాసకు లేదనీ బ్రిటన్ వాదన.

చైనాలో బ్రిటిష్ వైమానిక ప్రతినిధివర్గం

లండన్, అక్టోబరు 8

ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న బ్రిటిష్ వైమానిక కార్పొరేషన్ ప్రతినిధివర్గం చైనా వైమానిక కంపెనీతో సహకార ఒప్పందంపై సంప్రదింపులు సాగిస్తున్నట్లు నేడిక్కడికి వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

చైనా వైమానిక కంపెనీ ఆహ్వానంపై ఈ సంప్రతింపులు సాగుతున్నవి.

యూరప్‌కు వెళ్ళే చైనీయులు ప్రస్తుతం హాస్కో మీదుగా ప్రయాణం చేస్తున్నారు.

ఇప్పుడు జరుగబోయే ఒప్పందం ప్రకారం హాంకాంగ్ మీదుగానూ లేదా పాకిస్తాన్‌మీదుగానూ ప్రయాణ చేసేందుకు వీలవుతుంది.

రెవెన్యూమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి అర్జీలను 9 వ తేదీన విశాఖపట్నం వెడతారు.

అధికధరల ఎలవెన్సు, బోనసుకై త్వరలో దేశవ్యాపిత ఉద్యమం

కమ్యూనిస్టుపార్టీ ప్రారంభిస్తుందని బొంబాయిసభలో ఛైర్మన్ డాంగే ప్రకటన

బొంబాయి అక్టోబరు 7

అన్ని పరిశ్రమలలోను జీవన వ్యయ సూచికలనుబట్టి అధిక ధరల ఎలవెన్సులను హెచ్చించాలనీ, పారిశ్రామికకార్మికులకు ఒకనెల వేతనాన్ని బోనసుగా ప్రకటించాలనీ కోరుతూత్వరలో భారతకమ్యూనిస్టుపార్టీ దేశవ్యాపిత ఉద్యమాన్ని ప్రారంభిస్తుందని ఛైర్మన్ డాంగే నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

శివాజీ పార్కులో జరిగిన బహిరంగ సభలో శ్రీ డాంగే ప్రసంగిస్తూ ఇలా అన్నారు

"త్వరలో బోనస కమిషన్ (శ్రీ డాంగే దీనినే సత్యులు) తన నివేదికను సమర్పించనున్నది కార్మికులప్రయోజనాలకు వ్యతిరేకంగా ఆ నివేదిక ఉన్నట్టయితే, వారు ఆందోళన చేయడానికి సంసిద్ధంగా ఉండాలి. కానీఎకంగా పార్లిమెంటరీ పద్ధతులు తమ ఆందోళనద్వారా తమ ప్రయోజనాలను సాధించుకొనే ప్రయత్నిస్తాయి. వీరి చర్యలను ఎదుర్కోవడానికి కార్మికులు సిద్ధారాలి"

"ఆగస్టు 20 న కార్మికవర్గం దిగ్విజయ మొనర్చినబొంబాయిబంద్ ఉద్యమంలోను, సెప్టెంబరు 13 న ఢిల్లీలోకమ్యూనిస్టుపార్టీనిర్వహించిన మహోన్నత ప్రదర్శనలోను, పార్లమెంటుకు సమర్పించిన మహోవిజ్ఞాపనలోను ప్రదర్శితమైన ప్రజాభిప్రాయానికి ప్రభుత్వం తన నిర్బంధవిధానపు చక్రాన్ని దాదాపు అడ్డుచెసింది టింగారం కంట్రోలు నిబంధనలలో తీవ్రమైన మార్పులను చేసింది. వాటి ఫలితంగానే శ్రీ పాటిల్, శ్రీ మొరార్జీలు కేంద్ర ప్రభుత్వం నుండి తొలగింపబడ్డారు. ఈ విజయాలు స్వల్పమైనవేమీ కావు."

ఆత్రే అరెస్టు ప్రస్తావన

భారత రక్షణనిబంధనచ్రింద శ్రీ ఆత్రేను అరెస్టుచేయడం గురించి ప్రస్తావిస్తూ శ్రీ డాంగే ఇలా అన్నారు

"రాష్ట్రంలో అభివృద్ధికర శక్తులపై మహారాష్ట్ర ప్రభుత్వంలోని ప్రతీప శక్తులు సాగించినదాడికి ఇది చిహ్నం. శ్రీ ఆత్రే అరెస్టు కార్మికవర్గానికి ఒకసవాల్.

శ్రీ ఆత్రే నడిపిన పత్రికద్వారా కార్మికవర్గ లక్ష్యాలను, సామాన్య మానవుని ఆశయాలను ఇరోధికంగా వ్యాప్తి పొందించేందుకు పాటుపడ్డారు ఈ ప్రతీపశక్తుల దాడిని మన మంతా ప్రతిఘటించాలి" అని డాంగే వక్కాణించారు.

ఆలీసాబ్రీతో భారత రాయబారి భేటీ

కైరో, అక్టోబరు 8

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రీని భారతరాయబారి అజీమ్ హుస్సేన్ నేడు కలుసుకొని సంభాషణలు జరిపారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో, నాన్‌అలీమధ్య జరుగబోయే సంభాషణలన్నీ వీరు వర్ణించినట్టు తెలుస్తోంది.

పోచంపాడు పని అసంతృప్తికరం

శ్రీ హయగ్రీవాచారి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 8

పోచంపాడు ప్రాజెక్టు పని సంతృప్తికరంగా సాగుతులేదనీ, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు రెండూ అత్యవసర ప్రాజెక్టులుగా పరిగణించి వాటి పనిని త్వరితం చేయాలనీ తెలంగాణా ప్రాంతీయకమిటీ అధ్యక్షుడు హయగ్రీవాచారి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో అన్నారు.

ప్రణాళికలో కేటాయించిన నిధులుగాక తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేకంగా చేసిన అప్పును గురించి యిలా తెలియజేశారు.

తెలంగాణాలో విద్యుత్ ఎత్తకాలకు 3 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. గ్రామీణ విద్యుత్ పథకాలకే ప్రత్యేకంగా 2.95 కోట్లు ఖర్చు పెట్టబడింది.

మొత్తం 242 గ్రామాలలో 1956వ సంవత్సరానికి90గ్రామాలకు విద్యుత్‌సప్లయిచేయబడింది. మరో 90 గ్రామాలలో పని వివిధ దశలలో కొనసాగుతున్నది. గ్రామీణ విద్యుత్ పథకాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ నిధుల నుండి 3 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.

ప్రణాళికా ఎత్తకాలలో కేటాయించిన నిధులుగాక ఎకుంఠేమానికి 5.54 లక్షలు, ఆరోగ్యాభివృద్ధికి 23.52 లక్షలు, పరిశ్రమలకు 32 లక్షలు, జిల్లాపరిషత్ తదనాలకు, రోడ్లకు 1.51 కోట్లు, పబ్లిక్‌వర్క్సురోడ్లకు 1.29కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది, మొత్తం 9.95 కోట్లు అదనంగా తెలంగాణా అభివృద్ధికి ఖర్చు పెట్టడం జరిగింది.

డొమినికన్ రిపబ్లిక్‌లో అత్యవసర పరిస్థితి

కాంటీడామినికా, అక్టోబరు 8

ప్రాకంలో ఉన్న మాజీ అధ్యక్షుడు జువాన్ బోష్‌ను బలపరచే విద్యార్థులకు పోలీసులకు సంఘర్షణ జరిగిన కారణంగా డొమినికన్ రిపబ్లిక్‌లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు

గుమిగూడిన 2 వేలమంది విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు భాష్పవాయువును ప్రయోగించారు, ఆ తరువాత తుపాకులను కూడ ప్రేల్చారు.

పలుమంది గాయపడ్డారో ఇంకా వివరాలు అందిలేదు.

పంచాయతీ చట్టం సవరణలు

ప్రభుత్వంతీసుకురాదలచిందని మంత్రి శ్రీ చెన్నారెడ్డి

తిరుపతి, అక్టోబరు 7

గతంలోవచ్చిన అనుభవసంపన్నమైన ప్రభుత్వం పంచాయతి చట్టంలో అనేకమైన సవరణలను తీసుకురావలచింది. రాష్ట్ర ప్రణాళిక, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడిక్కడ తెలియజేశారు

ఇందులో ఒక సవరణ మూలంగా రాబోయే పంచాయతీ సమితుల ఎన్నికలు రహస్య ఓటింగ్ ఎద్దతిపై జరపడానికి వీలు ఏర్పడుతుందని చెప్పారు.

నేడిక్కడ జరిగిన పంచాయతీ రాజ్ నిర్వహణాధికార్ల ప్రాంతీయ మహాసభను ప్రారంభించుచూ పంచాయతీ సమితులకు పోటీ లేకుండా ఎన్నికలు జరగడం వాంఛనీయమనీ, అలాంటి సమితులకు ప్రభుత్వం బహుమతులు యివ్వడానికి నిర్ణయించిందనీ శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

చిన్న ప్రాంతాల్లోనే ఎన్నిక సమితులుండడం దాన్ని ప్రస్తావిస్తూ అలాంటి సమితుల ప్రాంతాలను విస్తరించేయడానికిగల అవకాశాలను పరిశీలించవలసినదిగా నిర్వహణాధికార్లను కోరాను.

"పి. సి. సి. ని రద్దు చేయాలి"

కాంగ్రెసు అధ్యక్షునికి తిరుగుబాటుదార్ల విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబరు 8

ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దుచేసి దాని స్థానే అడ్‌హాక్ కమిటీని నియమించాలని సంజీవయ్య వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఏ ఐ. సి. సి. అధ్యక్షుని కోరారు.

కాంగ్రెస్‌సంస్థ ఎన్నికలు ఏదోవిధంగా చాయిదా ఎడేందుకు, అవసరమయిన అటంకాలూ, అశ్యంతరాలను మంత్రివర్గ ముఖారాలు కల్పిస్తున్నారని వీరు ఆరోపించారు.

పి. సి. సి. కార్యవర్గాన్ని రద్దుచేయాలని కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షునికి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌వాదులు సంతకాలతో ఒక మెమొరాండాన్ని అందజేసేందుకు సంజీవయ్యవర్గం తలపెట్టిన కార్యక్రమం సఫలం కానందున వైరిపక్షవర్గ నాయకులు సంతకాలతో ఒక మెమొరాండాన్ని ఇవ్వడానికి నిర్ణయించారు.

పి. సి. సి. స్థానే నియమించబడిన అడ్‌హాక్ కమిటీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో వెంటనే ఎన్నికలు పూర్తిచేయాలని వీరు కోరదలిచారు.

అయితే, ఈ సమావేశానికి సంజీవరెడ్డి వ్యతిరేక వర్గంలో ప్రముఖులుగా పరిగణించే శ్రీయుతులు యస్ బి పి. రామారావు, పిడతల రంగారెడ్డి గార్లు హాజరు కాలేదు.

కాంబోడియాపై దియమ్ ఆరోపణ

సైగాన్, అక్టోబరు 7

దక్షిణ వియత్నాంలోని తన ప్రభుత్వాన్ని కూలద్రోసి, ఈ దేశం ఒక తటస్థ దేశంగా మారేలా చేయడానికి కాంబోడియా ప్రయత్నిస్తున్నదని, దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు గోదిన్‌దియమ్ నేడు శాసనసభలో ఆరోపించారు.

కాన్పూరులో అత్యవసర పరిస్థితి ప్రకటన

లక్నో, అక్టోబరు 8

కాన్పూర్‌నగర్ అత్యవసర పర్వీస్‌లలో పనిచేసే కార్మికులు సమ్మె జేస్తామని హెచ్చరిక జేస్తున్నదృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నేడు ఎట్టాంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

యుగోస్లావియాపై చైనా కరపత్రం

పంపకం తగదని విదేశాంగ కార్యాలయం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 8

యుగోస్లావియాను వ్యతిరేకంగా భారత దేశంలో చైనా దౌత్యకార్యాలయం పంచుతున్న కరపత్రం, స్నేహదేశంపై దాడిగా భారత ప్రభుత్వం భావిస్తున్నదని చైనా రాయబారికి విదేశాంగ కార్యాలయం తెలియచేసింది

"యుగోస్లావియా శోషణకు దేశమా?" అనేది ఆ కరపత్రం పేరు.

అవినీతి చర్యల విచారణ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఆంధ్ర, బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూర్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్‌పార్టీ అవినీతి విచారణసంఘం నేడు పరిశీలన ప్రారంభించింది.

గంటసేపు జరిగిన సమావేశానికి కామరాజ్, యుధిష్ఠిర్ మీనా, జగజీవన్‌రామ్ హాజరయ్యారు

పంజాబు, కేరళ రాష్ట్రాల విషయాలను నెహ్రూతో చర్చిస్తున్నందువల్ల ఆ సమస్యల గురించి కమిటీ పరిశీలించలేదు.

నేటి సమావేశంలో గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ త్రిభువన్‌దాస్, పాటిల్ కూడా పాల్గొన్నారు.

సిరియా - ఇరాక్‌ల మధ్య సైనిక ఒప్పందం

డమాస్కస్, అక్టోబరు 8

సిరియా, ఇరాక్‌ల మధ్య ఒక సైనిక ఒప్పందం కుదిరిందని సిరియా నాయకుడు జనరల్ ఎమెన్ హఫీజ్ నేడిక్కడ పత్రికటించారు.

సిరియా, ఇరాక్‌ల సంయుక్త సైన్యానికి ఇరాక్ రక్షణమంత్రి జనరల్ నూరీఎలీమ్ అధిపతిగా ఉంటారు.

140 కోట్ల ఖర్చుతో గృహనిర్మాణ పథకం

ప్రణాళికాసంఘం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబరు 8

కార్యాలయాలు కొరతనూ, నివాసగృహాలు కొరతను తీర్చేందుకు 140 కోట్ల ఖర్చుతో ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలలో అనుకూల పరిచేందుకు కేంద్ర గృహనిర్మాణాల మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది.

ఈ పథకం ఈ ప్రణాళికలో మిగిలిన రెండు సంవత్సరాలలోనూ, 4 వ ప్రణాళికా కాలంలోనూ అమలు జరగుతుంది ఈ పథకంక్రింద 50 లక్షల దుకాణాలకు విస్తీర్ణం కల్గిన కార్యాలయాలూ, 74,000 నివాస గృహాలూ నిర్మించటం జరుగుతుంది.

ఈ పథకం ప్రణాళికాసంఘం కేంద్ర ఆర్థికశాఖ పరిశీలనలో వుంది.

మూడవప్రణాళికలో నిర్మాణపథకాలకు 35 కోట్లు ఖర్చుపెట్టాలనే లక్ష్యం పూర్తియిందనీ, అందువల్ల ఆ సీలింగ్‌ను 60 కోట్లకు పెంచమని తాము కోరామని గృహనిర్మాణ శాఖ ప్రతినిధి అన్నారు.

4 వ పంచవర్ష ప్రణాళికా లక్ష్యాలు

వచ్చే నెలలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 8

నాల్గవ ఎంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు, అభ్యర్థులపై ఒక ఎజెండా నివేదికను ప్లానింగ్ కమిషన్‌కు త్వరలో సమర్పించటం జరుగుతుంది. వచ్చే నెలలో ఇది ప్రకటిత మవుతుంది ఈ నివేదికను 28 గ్రూపులవారు రూపొందిస్తారు. వీరిలో ప్లానింగ్ కమిషన్ ప్రతినిధులు, అంతర్జాతీయ వాణిజ్య, కాగ్రీయ పరిశోధన, కుటుంబ నియంత్రణ, తదితర మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఉన్నారు.

నాల్గవ ఎంచవర్ష ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను ప్రారంభించే అత్యంత ముఖ్యపథకాలను వీరు సూచిస్తారు.

పరిశ్రమల విస్తరణతోపాటు త్వరిత వ్యవసాయ ఉత్పత్తి సాధనగుదలను సాధించటమే నాల్గవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యమని రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచించినట్లు తెలుస్తోంది. దీనికోసాటు రవాణా, విద్యుత్శక్తి, విద్యా నదుపాయాలుకూడా అభివృద్ధి గావాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది.

ఈ లక్ష్యాల సాధనకై దేశీయ వనరుల పొదుపు పెరగాలని, పరిశ్రమలనిర్మాణంలోను, మేనేజిమెంటులోను సామర్థ్యం అభివృద్ధి చెందాలని, ఎగుమతులను తగినంతగా పెంచాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది.

అభివృద్ధి కార్యక్రమాల ముఖ్యలక్ష్యాలు (1) సోషల్ సూనూన సమాజస్థాపన (2) దేశంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి సమానత్వం (3) ఉద్యోగవసతుల పెరుగుదల (4) స్వయంపోషక ఉత్పత్తి, ఆర్థికవ్యవస్థ పెరుగుదల.

పంజాబులో రాష్ట్రపతి పరిపాలన

తొమ్మిదిమంది ప్రతిపక్ష నాయకుల ప్రకటన

జలంధర్, అక్టోబరు 8

పంజాబులో రాష్ట్రపతి పరిపాలనను నెలకొల్పవలసినదిగా తొమ్మిదిమంది ప్రతిపక్ష నాయకులు నేడు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్‌కైరాన్‌పై వచ్చిన ఆరోపణలనుగురించి, ఇప్పుడు ప్రధాన మంత్రి జరుపుతున్న విచారణను ఒక సుప్రీం కోర్టు న్యాయమూర్తికి అప్పగించాలని కూడ ఒక ప్రకటన చేశారు.

ఇప్పుడు జరుగుతున్న విచారణ ఒక తతంగం మాత్రమేనని, తమ ఆరోపణలకు జవాబు చేసుకోనేటందుకు ప్రతిపక్ష నాయకుల కెవరికీ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు, ప్రధాన మంత్రి శ్రీ కైరాన్‌ను, ఆరని కుటుంబాలను మాత్రం పిలిచారు. కాని ప్రతిపక్షంవారి నెవరినీ పిలవలేదు

ప్రధానమంత్రి విచారణ ఏకపక్షంగాపుంటుందనే భయాన్ని వ్యక్తంచేస్తూ వారంతా ఒక మెమొరాండాన్ని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కు సమర్పించారు.

రాష్ట్రపతికి అర్పిన మెమొరాండంలోని ఆరోపణలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎవరైనా విచారించితే, మరిన్ని లోపాలు బయటపడగలవని వారన్నారు.

విచారణ జరుగుతూండగా, సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ నేనను ప్రధానమంత్రి క్షమించుమని పిలవబడే పుస్తకాలు ఇవ్వడానికి ఈ ప్రకటనలో తీవ్రమయిన అభ్యంతరం వెలిబుచ్చారు.

శ్రీయుతులు దేవీలాల్ చౌటాలా అబ్దుల్ మనీ, యజ్ఞదత్త, బసంత్‌సింగ్, లాహోరీలాల్ భాటి, హెచ్చర్ తారాసింగ్, కిషన్‌లాల్, మకిరాందాగ్రి జగన్‌నారాయణ్‌గారులు తమ్రకటనపై సంతకాలు చేశారు.

గుంటూరుజిల్లా పెదకూరపాడులో విస్తృత ఉపయోగ మరియు జరిపిన సందర్భముగా కైస్తవ సేవిసుకు 5 ఎర్లాంగుల దూరములో ఒక చెట్టు గూడులో పిడుగుపడి గూడు కాలిపోయింది.

సింగపూర్‌లో కార్మికనాయకుల అరెస్టులు

ప్రభుత్వ దమననీతికి వ్యతిరేకంగా సమ్మెలు

సింగపూర్, అక్టోబరు 8

సింగపూర్‌లో ఈ నేళ తెల్లవారుఝామున అతివాద ట్రేడ్‌యూనియన్ నాయకులను కొందరిని ప్రభుత్వం అరెస్టుచేసింది ఒక లక్షమంది ఎత్తుగడిగల 'సింగపూర్ ట్రేడ్ యూనియన్స్ అసోసియేషన్' అధ్యక్షునితోనా అరెస్టుచేశారు.

కాసన సభ్యులు యస్ టి. దానిని కూడా అరెస్టు చేశారు

ట్రేడ్ యూనియన్లకు వ్యతిరేకంగా ప్రభుత్వం అమలుపరచదలచిన చిత్తాసంబంధ నిర్బంధ సవరణ జనరల్ సమ్మె చేయాలని ట్రేడ్ యూనియన్లు గతరాత్రి నిర్ణయించుకున్నాయి. ఈ సమ్మెను భగ్నం చేసేందుకు ప్రభుత్వం ఈ అర్డినెన్సు ఒడిగట్టింది

కాని, సమ్మెలు ప్రారంభ మయాయి.

మొట్టమొదట సమ్మె ప్రారంభించింది రబాణా కార్మికులు పేర్కొంటే రబాణా కార్మికులు సమ్మెలోకి వెళ్ళారేమ సమ్మె ఇతర రంగాలకు కూడా విస్తరించ గలదని నాయకులంటున్నారు.

ట్రేడ్‌యూనియన్‌లపట్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా సాగే సమ్మెలో 29 యూనియన్ నాయకత్వాన రేపు మరో 40 వేలమంది కార్మికులు పాల్గొనా నున్నారు.

దేశంలో తిరుగుబాటుచేసి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ట్రేడ్‌యూనియన్ నేతలు ప్రయత్నించారనే నెపంతో ఈనేళ ఉదయం 17 మంది కమ్యూనిస్టు నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది

సుమారు లక్షమంది కార్మికులు రేపు జరిగే జనరల్ సమ్మెలో పాల్గొనే అవకాశం ఉన్నందున దేశమంతటా పోలీస్ బందోబస్తు ఏర్పాటయింది

ఇప్పటికే 60 వేలమంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నందువల్ల సింగపూర్ పరిశ్రమ

నెల్లూరు జిల్లాలో తీవ్రమైన అనావృష్టి

అనేక ప్రాంతాలలో పనులు లేక వలసలు ప్రారంభం

నెల్లూరు, అక్టోబరు 8

కాలమాన పరిస్థితులు విపరీతంగా పుంతకం వలన నెల్లూరు జిల్లాలో అనేక ప్రాంతాలు అనావృష్టివలన బాధపడుతున్నాయి

మెట్ట ప్రాంతాలయిన దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి, కావలి తాలూకాలతో సీటీ ఎడ్డికి ఉపరుకటుపుగాఉన్నది

మార్ మధ్యలో ప్రారంభమయిన వర్షాలు సెప్టెంబరు వరకు కురుస్తూ వచ్చాయి. మొత్తం మీద, 12-14 అంగుళాలు వర్షం ఈ కాలంలో పడ్డది. గత రెండునెలలుగా అరైన వరాలువెపు గతనాల్గునెల్లాను, జిల్లాదెబ్బతింటుంది 11 అంగుళాలవర్షం పడ్డప్పటికీ, ఈ వానలు, కొన్ని ప్రాంతాలలోపే ప్రధానంగా అయినవి ఒకేసారి వర్షాలపై ఆధారపడే మెట్ట ప్రాంతాలలో ఇందువలన పెద్దనష్టం సంభవించింది.

డెల్టాకాని ప్రాంతంలో చాలాభాగం పడాలుగానే ఎదిపస్తుంది మెట్ట ప్రాంతాలన్నింటా వ్యవసాయపు పనులే పేపీ కొనసాగడంలేదు ఆర్థిక మాంద్యం ఒకటి పోగయ్యింది ప్రజలు తమలో ఒలులుదేరారు.

జిల్లా కలెక్టరు ఈ మధ్య మెట్ట తాలూకాలను సర్వటించి, వచ్చారు. సీటీ ఎడ్డికి ఎదిస్తితి ఆయన కూడా గుర్తించారు పాడాలాంగా అంతా బాగున్నట్లుగా వచ్చే ఆధికారి నివేదికలో కూడా ఎరిస్తితులు బాగలేవని తెలియ చేస్తున్నారట.

జిల్లాలోని పశువులు రెవిన్యూబోర్డు మొదటి నత్తువ దగ్గరకు రాయడానికి వెళ్ల వ్యవసాయదార్ల యిక్కడ్లను తెలియజేశారు జనానికి పనులు చూపించేటందుకు ప్రభుత్వం ఏ ఏర్పాటు చేయబడుతున్నదో ఇంకా తెలియడంలేదు

ప్రభుత్వంవారి నివారణ చర్యలు మాత్రమే ఈపరిస్థితులు విషమించకుండా తోడ్పడగలవు.

ఆల్జీరియా జాతీయ శాసనసభ సభ్యుని అరెస్టు

మిలెంట్, అక్టోబరు 7

ఆల్జీరియా జాతీయ శాసనసభ సభ్యుడు బౌలాం ఔసిదీకను ప్రభుత్వ సైనికులు నేడిక్కడ అరెస్టు జేశారు

ఈ మధ్య ఉత్తర కొరియా ప్రాంతంత్ర్య దినోత్సవాలకు హాజరయిన ఆల్జీరియా ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు ఆల్జీరియా మాతృదేశానికిఆసుకూలంగా ఆయినటటువంటి

రాజోలు బ్లాక్ రాజకీయ పాఠశాల

అక్టోబరు 12_15 తేదీలమధ్య అంతర్వేదిపాలెంలో

రాజోలు, అక్టోబరు 9

తూర్పు గోదావరిజిల్లా రాజోలుబ్లాకు రాజకీయ పాఠశాల ఈ నెల 12, 13, 14 15 తేదీలలో అంతర్వేదిపాలెంలో(కులవారి కొట్టువద్ద) జరుగుతుంది

శ్రీ యువజన దేవులపల్లి కృష్ణ, పుల్లాల సత్యనారాయణ, పెదపాటి వెంకట్రావు ఇ దేవదాసు అప్పాలు వెంకట్రావురాజుగార్లు ఉపాధ్యాయులుగా వోజరుగుతున్నారు

ఉప కమ్యూనిస్టు కమిటీ సభ్యులు, కాపు కార్యకర్తలు, కాపు కమిటీ సభ్యులు, ఆసక్తి గలవారు పాల్గొనుట వోజన కావలెను 12 వ తేదీ ఉదయం 8 గంటలకే ప్రారంభమౌతుంది అందుచేత విద్యార్థులు 11 వ తేదీ రాత్రికే వోజన కాగోరు బడుచున్నారు

భోజనం కాపీవంతి ఏర్పాట్లుచూడ దేయబడుతాయని శ్రీ భూపతి వెంకటనర్సయ్య గారు తెలుపుచున్నారు.

గృహ నిర్మాణానికి ఉద్యోగస్తులకు ప్రభుత్వ అప్పులు

నిషేధాన్ని తొలగించుతూ మద్రాసు రాష్ట్రం నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 8

ఇళ్లు కట్టుకొనే నిమిత్తం ప్రభుత్వోద్యోగులకు అప్పులు ఇవ్వకుండా ఉన్న నిషేధాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది

జాతీయ ఆత్యవసర పరిస్థితి ఏర్పడిన తరువాత అధికారులు ఇవ్వడాన్ని నిషేధించారు

సహకార సంస్థలద్వారా గృహనిర్మాణాలకు పూనుకున్న అనేకమంది ఉద్యోగస్తులకు ఈ నిషేధంవలన ఆర్థికనష్టం చేయాలుకుందని రాయడారం జరిగినందున దానిని తొలగించాలని విజ్ఞప్తులు వచ్చాయి. దు 1250 లకు మించని జీతం తీసుకునే వుద్యోగులకు 24 నెలల జీతాన్ని రు 25 వేలు మించకుండా అప్పులు ఇవ్వవచ్చునని, పాతఇళ్లు మరమత్తు కొరకు 10 వేలు ఇవ్వవచ్చునని నిర్ణయించారు.

అస్సాంప్రభుత్వానికి కోటి రూ.ల అప్పు

జీవితభీమా కార్పొరేషన్ అంగీకారం

షిల్లాంగు, అక్టోబరు 8

ఎట్టణాలను అభివృద్ధి పరిచేటందుకు, రాష్ట్రంలో ఒక నిమిత్తం ఫ్యాక్టరీ నెలకొల్పుటందుకు అస్సాంరాష్ట్ర ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు అప్పు మంజూరు చేయడానికి జీవిత భీమా కార్పొరేషన్ అంగీకరించింది.

లక్నో యూనివర్శిటీ వ్యవహారాలు

విచారణ జరపడానికి రిటైర్డు హైకోర్టు జడ్జీల నియామకం

లక్నో, అక్టోబరు 8

యూనివర్శిటీ ఎరిపాలనపై అసంతృప్తి ఆరోపణలను చెప్తూ విద్యార్థి సంఘంవారు తమ నేతలు సమర్పించిన విజ్ఞాపనపత్రంలోనిఅంశాలను విచారించడానికి రిటైర్ అయిన ఒక రిటైరు హైకోర్టు న్యాయమూర్తులను నియమించగలమని లక్నో యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టరు ఎ. ఎ రావు ప్రకటించారు.

ఆ విజ్ఞాపన పత్రంలో చేయబడిన ఆరోపణల్లో చాలావరకూ అస్పష్టంగానూ, అతిశయోక్తులతోనూ కూడుకొని వున్నాయని అన్నారు

వైస్ చాన్సలర్‌కు విద్యార్థి సంఘంవారు సమర్పించిన విజ్ఞాపనపత్రంలో 21 ఆరోపణలు వున్నాయి అందులో ఒకటి యూనివర్శిటీ ఎరిపాలనలో జరుగుతున్న అవినీతి ఒకటి

హాస్టళ్ళ నిర్వహణను సంబంధించి ఎవరయినా ఏర్పాటుపరిచి మెరుగుపరచడానికి అవసరమైన చర్యలను సూచించడానికి అయిదుగురితో నూతన ఒక కమిటీని నియమించినట్లు వైస్ చాన్సలర్ ప్రకటించారు

నేపాల్-భారతదేశం సత్సంబంధాలు

భోపాల్, అక్టోబరు 8

అనేక శతాబ్దాలుగా భారత - నేపాల్ దేశాల మధ్యవున్న స్నేహసంబంధాలు ఇరుదేశాలు ఇంకా బలపడుతుమన్నయనే ఆశాభావాన్ని నేపాల్‌రాజు మహేంద్ర వెల్లడించారు

నాల్గురోజుల పర్యటన నిమిత్తం గ్వాలియర్ వచ్చిన వెంటనే ఆయనకు సన్మానం ఒకటి రాజు పై విధంగా అన్నారు ఆయనతో పాటు రాణీ రత్న ఇతర సిబ్బంది వున్నారు. భారతదేశంవలెనే నేపాల్‌లో సామ్యం, ఆర్థిక రంగాలలో శాంతియుత అభివృద్ధికై పాటుపడుతున్నదని ఆయన అన్నారు

తుపానులో అపాయం తప్పిన కాస్ట్రో

పరద బాధితులకు సహాయ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్న సందర్భంలో

హవానా, అక్టోబరు 8

క్యూబాలో ఇటీవలి తుపానువల్ల వచ్చినపరద బాధితులకు సహాయ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్న ప్రధాని కాస్ట్రోకు ప్రాణాపాయం కొద్దిలో తప్పింది తుపాను తాకిడికి గురి అయిన ప్రాంతాల్లో ఆయన భూమిమీద రోడ్డు మీద కూడా ఎయిరింపగు మోటారుకారులో పర్యటిస్తున్నారు

ఒక చోట పరద వల్ల ఉన్న ఒక నదిని దాటుతూండగా ఆ మోటారు కాలు అందులో మునిగిపోయింది అయినప్పటికీ పరివారం ఆయనను కాపాడాలు.

ఆయన తన పర్యటనను కొనసాగించాలని తుపానువల్ల నష్టాలపాలయినవారికి సహాయ కార్యక్రమానికి స్వయంగా ఆధ్వర్యం వహించాలని కూడా తూర్పుప్రాంతాలపై తుపాను అయిదురోజులుగా చెలరేగుతూనే ఉంది 37 సంవత్సరాలలో ఇంత తీవ్రమైన తుపాను ఇటువంటి కెప్పుడూరాదు

ఇది అపారమయిన ఆస్తినష్టం కలిగించింది అయితే ప్రాణహాని అంతగా రాదు

తుపానుతాకిడి ఇప్పుడు తగ్గుముఖం పట్టిందనీ, అది వాయువ్య దిశగా హోల్‌గుయిన్ వైపు సాగిపోతూందనీ అంటున్నారు

రెండురోజుల క్రిందట తుపాను తాకిడికి ఓరియంట్ రాష్ట్రంలోని ఈ హోల్ గుయిన్ బాగా గురి అయింది.

వేలాది ప్రజలను రక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు ఇంకా అనేక వేలమంది వందల మధ్యనిక్కడనున్నారు

అన్నిటికన్న ఎక్కువ నష్టానికి గురిఅయినది ఓరియంట్ రాష్ట్రంలోని కాబోసదీ లోయ ప్రాంతం ఈనది కట్టలు తెంచుకుని, రెండు వైపులా ఎన్నిందు మైళ్ళవరకు ఎంత పొలాలను, గ్రామాలను ముంచివేసింది అ ప్రాంతంలో వందలకొలది ప్రజలు ఇళ్ళకప్పులమీద, చెట్లపైన ప్రాణాలుఅరచేతపట్టుకు కూర్చొని, సహాయం కోసం ఎదురుచూస్తున్నారని వార్తలు వస్తున్నాయి.

అగర్తల ప్రాంతంలో భారీ వర్షాలు

అగర్తల, అక్టోబరు 8

గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాలవలన అగర్తల పట్టణంతోవున్న సంబంధాలన్ని తెగిపోయాయి రెండురోజులుగా కలకత్తానుండి విమాన ప్రయాణాలు ఆపుచేశారు టెలిఫోను, టెలిగ్రాపు తీగెలు చెడిపోయాయి.

రతిన్దాల్ నదిలో ఒక తండ్రి కొడుకు కొట్టుకుపోయారు, పోలీసులు తండ్రిని బయటకు తీసి కాపాడగలిగారు అనేక చెట్లు కూలిపోయాయి, కొవాయి, కమల్పూరు, సోనమూర్ ప్రాంతాలలోని పంటలు నీటిలోమునిగిపోయాయి

తూర్పు పాకిస్తాన్లో పెను తుఫాన్

బరిసాల్ జిల్లాలో విపరీత నష్టం

ఢాకా, అక్టోబరు 8

గంటకు వందమైళ్ళ వేగంతో వీచిన పెను తుఫాన్ గాలికి తూర్పు పాకిస్తాన్‌లోని బరిసాల్ జిల్లాలో అపారం నష్టాలు వాటిల్లాయి

ఈ గాలికి ఒక రేవుణాలాలు, ఒకటో ఎత్తవ అనేక చిన్న ఎత్తవలు బరిసాల్ ఎట్టాం మీదుగోని కిర్టన్‌కోలా నదిలో మునిగిపోయాయి

బరిసాల్ జిల్లాలోని గృహాలలో సుమారు 75 వందలు కూలిపోయాయి ప్రాణనష్టాలు కూడా జరిగాయని భావిస్తున్నారు అయితే ఇంకా వార్తా వివరాలు తెలియలేదు

తుఫాన్‌వల్ల నీటిపై జరిగే రవాణా బాగా దెబ్బతిన్నది పెనుగాలులు నౌకలనీ, కొట్టుల్లనూ కూడా తగిలాయి

బ్రిటిష్ కామన్వెల్తు కార్యదర్శి సింహళం రాక

కొలంబో, అక్టోబరు 8

బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల సహాయ కార్యదర్శి జాన్ టిల్స్వీ రేపు ఆదివారం కొలంబో వస్తారని అనుకుంటున్నారు

సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేయాలని సింహళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గురించి ఆయన ఇక్కడ ప్రభుత్వంతో చర్చించారు

వచ్చే జనవరి 1 వ తేదీనుండి సాధారణ భీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తామని ఆర్థిక మంత్రి ఇల్లింగవర్త్నే తన బడ్జెట్ ఉపన్యాసంలో ఇదివరకే స్పష్టం చేశారు అందుకు మీదుగా ఒక బిల్లు ప్రస్తుతం పార్లమెంటుముందు వున్నది

బ్రిటిష్ ఇన్సూరెన్సు కంపెనీకు ఏ పద్ధతిలో నష్టపరిహారం యిస్తారో ఇంకా తెలియలేదు.

మలేషియాకు ఫిలిప్పీన్స్ వ్యతిరేకత

బారాసభలోకారణాలవివరణ

బారా, అక్టోబరు 8

మలేషియాను గురించి సాబాహ్, ఉత్తర బోర్నియోల్లో జనవాక్యసేకరణ జరిపిన బారా బృందం సమర్పించిన నివేదికపై నిరసన తూపుకంగా తమ ప్రతిపత్తిని మలేషియాను గుర్తించవద్దని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి లాన్సాలోట్టోపాలో నేడు బారా సర్వసభ్య సభలో ప్రకటించినట్లు తెలిసింది

ఆ జనవాక్య సేకరణ సందర్భంలో బారా బృందంలోనాటు సాబాహ్ ఉత్తర బోర్నియోలకు వెళ్ళవలసిన ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ ఎరిపిన ప్రతినిధులు కలిగించినందుకు ఆయన బ్రిటిష్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

సాబాహ్, ఉత్తరబోర్నియో, ప్రజల్లో అధికభాగం మలేషియాకు అనుకూలంగా ఉన్నారని బారా బృందం నివేదిక ఇచ్చిన విషయమూ, ఈ జనవాక్యసేకరణ బ్రిటిషువారు నిర్వహించినదనీ, ఆ బృందం నివేదిక పూర్తిగా తప్పని, బ్రూనైప్రజలూ, ఇండోనేషియా వారూ ఖండించిన విషయమూ పాఠకులకు తెలిసినదే

జనవాక్య సేకరణ నిరాటంకంగా, స్వేచ్ఛగా జరగడానికి మీదటనుంచీ ఆటంకాలు కలిగించిందువల్ల బారా బృందం, ఆ రెండు ప్రాంతాల్లో అంతకుముందే బ్రిటిషువారు తేల్చిన నిర్ణయాన్నే ఎక్కువగా ఆధారపడవలసి వచ్చిందని లోపెజ్ తన ప్రసంగంలో తెలిపారు

బారా ప్రధాన కార్యదర్శి యూథాంట్ తమకు పూర్తి విశ్వాసం ఉన్నదనీ, ఆయన ఆదేశాలను బారా బృందం పూర్తిగా నెరవేర్చి తప్పకుండా బ్రిటిష్ దేశం బ్రిటిష్‌దనీ, లోపెజ్ తన ప్రసంగంలో ఖండితంగా తెలిపారు.

విషాహారంతిని ఇద్దరి మృతి

త్రిచూర్ సమీపంలో

త్రిచూర్, అక్టోబరు 8

విషాహారంతిని త్రిచూర్ సమీపంలో ఇద్దరు వరిరోయారు మరో నలుగురిని హాస్పిటల్‌లో చేర్చారు.

వీరంతా ఒకేచోటనుంచి ఎముకలు, చెడిపోయిన బియ్యంతో వండిన అన్నం తిన్నందువల్ల ఈ ప్రమాదానికి గురయినట్లు చెబుతున్నారు.

హాస్పిటల్‌లో చేరిన నలుగురు క్రమంగా కోలుకొంటున్నారు

కామరాజ్ పథకంపై లోహియా వ్యాఖ్య

కొయంబత్తూరు, అక్టోబరు 8

కామరాజ్ పథకమువలన కాంగ్రెసుపార్టీలో గందరగోళం, చడీచప్పుడు లేక పోయినప్పటికీ ఒక పిల్లకుంట వస్తుందన్నది డా॥ రాం మనోహర్ లోహియా నెడిర్డర అన్నారు నిరాశ చెందిన వర్తకులు, గ్రామపెద్దలు, పార్టీలో ప్రధానమంత్రికి ఇబ్బందులు తెచ్చి పెడతారని ఆయన భావిస్తున్నారు

కామరాజ్ పథకంపై కలకత్తా ప్రసంగంలో శ్రీ యస్ కె పాటిల్ దృక్పథాన్నిగురించి ప్రస్తావించి, ప్రజలు పార్టీ సాంప్రదాయం ఎంతవరకు ఎరిగి వివారాన్నే శ్రీ పాటిల్‌లాంటివారు విడిచి నడతాలనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. కొన్ని ఆశయాలు ప్రాతిపదికపై తప్పితే ఏ పార్టీ నిండిపోదు కాంగ్రెసుమాత్రం ఆశయాలను పదిలపెట్టి ఓట్లపై ఆధారపడి బ్రతుకుతున్నది

రాష్ట్రాలలోను, కేంద్రలోను మంత్రుల రాజీనామా చెయడాన్నిగురించి మాట్లాడుతూ వారంతా స్వచ్ఛందంగా రాజీనామా ఇచ్చారనడం సగమాత్రపు సత్యమేనని ఆయన అన్నారు, అదంతా నెహ్రూగారి ఇష్టానిష్టాలపై జరిగిందనీ కాబట్టి ఈ రాజీనామాను గురించి గందరగోళమంటూ కొంతపున్నది.

ఇదుగో! మీరు మాత్రమే తెరువకలిగిన కొత్త టినోపాల్ ప్యాక్!

టినోపాల్ ఇప్పుడు ఆకర్షణీయమైన రంగు రంగుల కొత్త ప్యాక్‌లో మీకు త్రి బాగా దొరుకుతున్నది!

కొత్త అల్యూమినమ్ ప్యాక్, మీరు మాత్రమే తెరువ గలుగునట్లు

ప్రత్యేకంగా సీలు చేయబడి ఉ

కొంచెము టినోపాల్ వెల్లని దుస్తులను ఇన్నిటికన్న తెల్లగా చేయును



టినోపాల్, తెల్ల గెలుగు వెక్కిపొ అక్కి స్విట్జర్లాండ్ వారి తయారు చేయబడిన ప్రతిమాత్రమే భారతదేశంలో తయారు చేయబడినవారు సుప్రీమ్ గెయిగి లిమిటెడ్ వారి, బోంబే సేల్స్ ఆఫీస్ ఎక్స్‌టెన్స్ బిల్డింగ్స్ వర్సిగేట్ బొంబాయి-1 ఏ ఆర్

మధురమైన, ఉత్తేజమునిచ్చు ఉత్తమమైన సారాయి, రుచి బాగా తెలిసిన వ్యక్తికి ఇష్టమైనది



బీహైవ్ బ్రాండీ

మధురమైన, ఉత్తేజమునిచ్చు, ఉత్తమమైన సారాయి; బీహైవ్ బ్రాండీ తిరిగి సమృద్ధిగా దొరుకుచున్నది.

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, ఆంధ్ర విజ్ఞాన సమితి తరఫున పబ్లిషర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1.